Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మనసేత్రం

Follow

పేజీలు 12

బుధవారం, 26 మార్చి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## స్పీకర్ వ్యాఖ్యలతో మనోవేదన

### ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి

వెనక్కి తీసుకుంటున్నట్లు స్పీకర్ స్పష్టీకరణ



హైదరాబాద్, మార్చి 25: అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల సందర్భంగా సోమవారం రాత్రి జరిగిన చర్చలో స్పీకర్ తనపై చేసిన వ్యాఖ్యలు మనోవేదనకు గురి చేశాయని బీఆర్ఎస్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. 'నాకే వినాలనిపిస్తలేదు... వాళ్లెలా వింటున్నారో నాకు అర్థం కావడం లేదు' అంటూ స్పీకర్ పలికిన మాటలు తనను బాధించాయన్నారు. ప్రసంగంలో ఎక్కడా పరిధి దాటి మాట్లాడలేదని, కానీ స్పీకర్ తనపట్ల అలా మాట్లాడటం అవమానం కలిగించిందని సునీత పేర్కొన్నారు. తన విషయంలో చేసిన వ్యాఖ్యలు సబబు అనిపిస్తే రికార్డులో ఉంచాలని లేదంటే తొలగించాలని స్పీకర్‌ను కోరారు. సునీత వ్యాఖ్యలపై స్పీకర్ ప్రసాద్ కుమార్ స్పందిస్తూ.. సునీతా లక్ష్మారెడ్డి అంటే తనకు అపారమైన గౌరవం ఉందన్నారు. తనకు 8 మంది సోదరీమణులు ఉన్నారని, మహిళలను ఎక్కువగా గౌరవిస్తానన్నారు. స్పీకర్ కుర్చీలో నుంచి - మిగతా 2వ పేజీలో

# 3న ముహూర్తం!

## రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు ఏఐసీసీ పచ్చజెండా?

నాలుగు లేదా ఐదుగురికి ఛాన్స్

2 బీసీలకు, 2 రెడ్డీలకు, ఎస్సీల్లో ఒకరికి చోటు

ఆరో బెర్తుపై క్లారిటీ వస్తే..

ఎస్టీల్లో లంబాడీ లేదా మైనార్టీలకు ఛాన్స్

ప్రేమ్‌సాగర్ కోసం పట్టుబడుతున్న డిప్యూటీ సీఎం

క్యాబినెట్ కూర్పులో చోటుదక్కని ఆశావహులకు..

డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్, విప్ పదవులు

**హైదరాబాద్, మార్చి 25:** కాంగ్రెస్ అధిష్ఠానం రాష్ట్ర మంత్రివర్గ విస్తరణకు పచ్చజెండా ఊపింది. ఏప్రిల్ 3న కొత్త మంత్రుల ప్రమాణస్వీకారం ఉండే అవకాశం ఉంది. ఖాళీగా ఉన్న ఆరు బెర్తుల్లో ఐదుగురితో భర్తీ చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. అందులో ఇద్దరు బీసీలు, ఇద్దరు రెడ్డి సామాజిక వర్గానికి చెందిన వారితో పాటు ఒక ఎస్సీ సామాజికవర్గానికి చోటు దక్కనున్నట్లు సమాచారం. ఈ మేరకు రాష్ట్ర కోర్ కమిటీ నుంచి ఏఐసీసీ వివరాలు తీసుకుంది. ఇప్పటికే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ నుంచి అభిప్రాయాలు సేకరించింది. రెడ్డి సామాజికవర్గం నుంచి ఉమ్మడి నిజామాబాద్ జిల్లాకు చెందిన మాజీమంత్రి, బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి, మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పేర్లు దాదాపు ఖరారైనట్లుగా తెలుస్తోంది. వీరిద్దరితో పాటు రంగారెడ్డి జిల్లా నుంచి ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి పేరు కూడా పరిశీలనలోకి వచ్చినట్లుగా సమాచారం. అయితే ఈ ముగ్గురిలో ఇద్దరికి చోటు దక్కే అవకాశం ఉందని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఇక బీసీ సామాజికవర్గం నుంచి ఇద్దరికి చోటు ఇవ్వనున్నారు. తెలంగాణ బీసీల్లో బలమైన సామాజికవర్గమైన ముదిరాజ్ సామాజిక వర్గం నుంచి మక్తల్ ఎమ్మెల్యే శ్రీహరి, మున్నూరుకాపు సామాజికవర్గం నుంచి వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌కు మంత్రివర్గంలో చోటు దక్కే అవకాశం ఉన్నట్లు గా సమాచారం. ఎస్సీ సామాజిక వర్గం నుంచి చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కు అమాత్య పదవి దక్కనుందని చెబుతున్నారు. ఇప్పటికే వివేక్‌తో పాటు ఆయన సోదరుడు వినోద్ ఎమ్మెల్యేలుగా ఉన్నారు. వివేక్ తనయుడు వంశీ పెద్దపల్లి నుంచి ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్నారు. వివేక్‌కు మంత్రి పదవి ఇస్తే మిగతా వారి నుంచి వ్యతిరేకత వస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యతిరేకించినట్లుగా సమాచారం. అదే జిల్లా నుంచి మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావుకు అవకాశం ఇవ్వాలని పట్టుపడుతున్నట్లుగా తెలుస్తోంది. అయితే వివేక్ వెంకటస్వామి బీజేపీ నుంచి కాంగ్రెస్‌లో చేరినప్పుడు మంత్రి పదవి ఇస్తామనే హామీ ఇచ్చామని ఢిల్లీ పెద్దలు సర్దిచెబుతున్నట్లుగా టాక్ వినిపిస్తోంది. ఇక ఆరో మంత్రి పదవిపైనా చర్చ జరుగుతోందని సమాచారం. దానిని బంజారాలకు ఇవ్వాలా? ముస్లిం మైనార్టీలకు ఇవ్వాలా? అనే అంశంపై క్లారిటీ రావాల్సి ఉంది. కాంగ్రెస్‌లో ప్రస్తుతం ముస్లింల నుంచి ఎమ్మెల్యేలు లేకపోవడంతో.. ఇటీవలనే ఎమ్మెల్సీగా ఎన్నికైన అమీర్‌అలీఖాన్ పేరుకు కూడా తెరపైకి వస్తుంది. ఎస్టీల్లో ప్రస్తుతం ఆదివాసీ కమ్యూనిటీకి చెందిన సీతక్క పంచాయతీరాజ్ మంత్రిగా కొనసాగుతున్నారు. బంజారాలకు ఇవ్వాలని భావిస్తే డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ రామచంద్రనాయక్, నల్లగొండ జిల్లా దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పేర్లు పరిశీలనలో ఉన్నాయి. అయితే ఆరో మంత్రి భర్తీ ఇప్పుడు ఉంటుందా? లేదా? అన్నదానిపై క్లారిటీ రావాల్సి ఉంది. మంత్రి పదవులను ఆశిస్తున్నా, చోటు దక్కనివారికి డిప్యూటీ స్పీకర్, ప్రభుత్వ చీఫ్ విప్‌తో పాటు విప్ పదవులను ఇచ్చి బుజ్జగించాలనే ఆలోచనతో ఉన్నట్లుగా తెలుస్తోంది.

### హైదరాబాద్‌కు తిరిగివచ్చిన సీఎం, పీసీసీ చీఫ్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్ ఢిల్లీ పర్యటన ముగించుకుని - మిగతా 2వ పేజీలో



## నాకు హెూంమంత్రి పదవంటే ఇష్టం!

### మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 25: 'నాకు మంత్రి పదవి వస్తుం దని ఆశిస్తున్నా..ఆ మంత్రిత్వ శాఖ (హెూంశాఖ) అంటే ఇష్టం.. కానీ అధిష్ఠానం ఏ పదవి ఇచ్చినా చేస్తా..' అని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి తన మనసులో మాటను బయటపెట్టారు. మంగళవారం ఆయన అసెంబ్లీ లాబీలో మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. సామార్థ్యాన్ని బట్టి మంత్రులను ఎంపిక చేయాలని, లోక్‌సభ ఎన్నికల సమయంలో భువనగిరి ఎన్నికల బాధ్యతలు సమర్థవంతంగా నిర్వహించానని తెలిపారు. మంత్రి పదవి విషయంలో ఢిల్లీ నుంచి ఎటువంటి ఫోన్ రాలేదని తెలిపారు.





# లిక్కర్ వార్

**ప్రశాంత్ రెడ్డి**

బెల్టు తీస్తామన్నారు.. కానీ కొత్త బ్రాండ్లు, బీర్లు, బార్లు, బెల్టుషాపులు తెచ్చారు. రూ.12 వేల కోట్ల ఆదాయం పెంచుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెంచుతున్నారు. కొత్త మద్యం విధానాన్ని వెంటనే విత్ డ్రా చేసుకోవాలి.

**శ్రీధర్‌బాబు**

బెల్టు షాపులను ప్రవేశపెట్టిందే బీఆర్ఎస్ సర్కారు. చౌకధర దుకాణాల్లోనూ బెల్టు షాపులు తీసుకువచ్చిన ఘనత వారిదే. బెల్టుషాపులపై బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు.

**హైదరాబాద్, మార్చి 25:** రాష్ట్ర ప్రభుత్వ నూతన మద్యం విధానం, బెల్టుషాపుల వ్యవహారంపై అసెంబ్లీలో వాడీవేడిగా చర్చ జరిగింది. 'బెల్టు తీస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చి బెల్టు షాపులను విచ్చలవిడిగా పెంచారని, ఆదాయం కోసం ప్రజల ఆరోగ్యాన్ని పణంగా పెడుతున్నారంటూ బీఆర్ ఎస్ సభ్యుడు వేముల ప్రశాంత్ రెడ్డి ఆరోపించగా.. బెల్టు షాపులు తెచ్చిందే బీఆర్ఎస్ పార్టీ అని మంత్రి శ్రీధర్‌బాబు కౌంటర్ ఇచ్చారు. బీఆర్ఎస్ నాయకుల తీరు దయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందంటూ ఎద్దేవా చేశారు. ఇదే అంశంపై సమాధానమిస్తూ ఎక్సైజ్ మంత్రి జూపల్లి కృష్ణారావు బీఆర్ఎస్ సభ్యుల వైఖరి దొంగనే.. దొంగా దొంగా అన్నట్లుందని విమర్శలు చేశారు. ఎన్నికలకు ముందు ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. బెల్టు షాపులు లేకుండా చేస్తామని చెప్పి కొత్త బ్రాండ్లు, కొత్త బీర్లు, కొత్త బార్లు, కొ త్తగా బెల్టుషాపులు తీసుకువచ్చిందని విమర్శించారు. రూ.12 వేల కోట్ల ఆదాయం పెం చుకునేందుకు లిక్కర్ రేట్లు అడ్డగోలుగా పెం చుతున్నారని ఆరోపించారు. కొత్త మద్యం విధా నాన్ని వెంటనే విత్ డ్రా చేసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకునేందుకు మద్యాన్ని మార్గం గా ఎం చుకోవడం కరెక్టు కాదన్నారు. బెల్టు షాపులను ప్రవేశ పెట్టిందే బీఆర్ఎస్ సర్కారు అని మంత్రి శ్రీధర్ బాబు వేముల ప్రశాంత్‌రెడ్డికి ఘాటుగా సమాధానమిచ్చారు. చౌకధర దుకాణా ల్లోనూ బెల్టు షాపులు తీసుకువచ్చిన ఘనత వారిదేనన్నారు. బెల్టుషాపులపై బీఆర్ఎస్ సభ్యులు మాట్లాడటం దయ్యాలు వేదాలు వల్లించినట్లుందన్నారు. తామే బెల్టు షాపులు తెచ్చామని ప్రశాంత్ రెడ్డి ఒప్పుకోవడం సంతోషించదగ్గ విషయమన్నారు. తాము బెల్టు షాపులను అస్సలు ప్రోత్సహించబోమని, ఎక్సైజ్‌శాఖలో ఉన్న లోపభూ యిష్టమైన విధానాలను సరిచేసి ఆదాయాన్ని - మిగతా 2వ పేజీలో




# అంగారకుడిపై జీవం?

### అద్భుతాన్ని ఆవిష్కరించిన క్యూరియాసిటీ రోవర్

**న్యూఢిల్లీ, మార్చి 25:** నాసాకు చెందిన 'క్యూరియాసిటీ' రోవర్ అంగారక గ్రహం మీద పరిస్థితులను క్షుణ్ణంగా అధ్యయనం చేస్తోంది. ఇప్పటికే ఎంతో విలువైన సమాచారం సేకరించిన ఈ రోవర్ తాజాగా సేకరిం చిన కొన్ని నమూనాలు ఆసక్తిని రేకెత్తిస్తున్నా యి. ఈ రోవర్ అంగారక గ్రహం మీద అతిపెద్ద సేంద్రియ నిల్వలను గుర్తించింది. దీంతో ఆ గ్రహం మీద జీవరాశి మనుగడ సాగిందా? అనే కోణంలో శాస్త్రవేత్తలు పరిశోధనలు సాగిస్తున్నారు. ఈ రోవర్ ఎల్లో నైఫ్ బే అనే ప్రాం తంలో సుమారు 3.7 బిలియన్ సంవత్సరాల క్రితం నాటి రాతి నమూనాలను గుర్తించింది. వాటిలో కొన్ని సమ్మేళనాలు లభించాయి. ఈ సమ్మేళనాలలో డికేన్, అన్‌డికేన్, డొడికేన్ వంటివి ఉన్నట్టు విశ్లేషణలో తేలింది. ఇవి ఆల్కేన్లు. కార్బన్స్, హైడ్రోజన్‌తో ఉన్న సంతృప్త హైడ్రోకార్బన్లు.

**కొవ్వు ఆమ్లాల శకలాలు!:** అంగారక గ్రహం మీద లభించిన సమ్మేళనాలు కొవ్వు ఆమ్లాల శకలాలు అయి ఉంటాయని శాస్త్రవేత్తలు భావిస్తున్నారు. భూ మ్మీద రసాయన సమ్మేళనాలలో కొవ్వు

2వ పేజీలో ⏭



# భద్రాద్రికి కొత్త శోభ

దక్షిణ అయోధ్య భద్రాద్రి అభివృద్ధికి అడుగులు

టెంపుల్ సిటీగా భద్రాద్రి రామాలయం

భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్

తుమ్మల ప్రత్యేక చొరవతో సీఎం అంగీకారం

భూసేకరణకు 34 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం

**భద్రాద్రి కొత్తగూడెం మార్చి 25:** దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి రామయ్య ఆలయం నూతన శోభ సంతరించుకోనుంది. శ్రీరామనవమి సీతారామ కళ్యాణం నేపథ్యంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చొరవతో కాంగ్రెస్ సర్కారు కీలక నిర్ణయం తీసుకుంది. భద్రాద్రి రామయ్య ఆలయ అభివృద్ధికి పూనుకుంది. భద్రాద్రి రామయ్య అభివృద్ధి పనులకు ఆటంకంగా ఉన్న భూ సేకరణకు కాంగ్రెస్ సర్కారు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. భద్రాద్రి ఆలయ భూ సేకరణ సమస్యను మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ముఖ్యమంత్రి కి దృష్టికి తీసుకు వెళ్లగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి యుద్ధ ప్రాతిపదికన భూసేకరణ చేపట్టేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావును ఆదేశించారు. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రూ 34 కోట్లు నిధులను విరుదల చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో రామ నవమి కి దక్షిణ అయోధ్య టెంపుల్ సిటీకి అడుగులు పడనున్నాయి.

**అడిగిందే తడవుగా** ....ఆదివారం రోజున ఆలయ పండితులు గౌరవ ముఖ్య మంత్రిని కలిసి భద్రాచల సీతారామచంద్రస్వామి

2వ పేజీలో ⏭



# అంగారకుడిపై జీవం?

(మొదటి పేజీ తరువాయి)

ఆమ్లాలు ఉంటాయి. ఈ మూలకాలను కనుగొనేందుకు శాస్త్రవేత్తలకు కష్టం అయింది. కా నీ కొన్ని కారణాల వల్ల క్యూరియాసిటీ శాస్త్రవేత్తల బృందం దీన్ని ఛేదించారు. 'మా పరి శోధనలు ఈ గ్రహం మీద రసాయనిక స మ్మేళనాలు ఉన్నాయన్న విషయం నిర్ధారించాయి'. అని శాస్త్రవేత్తల బృందానికి నాయ కత్వం వహిస్తున్న కరోలైన్ తెలిపారు. క్యూరియాసిటీ శాస్త్రవేత్తలు గతంలో కూడా అంగా రకుడి మీద చిన్న పాటి సేంద్రియ సమ్మేళనాలను కనుగొన్నారు. పెద్దఎత్తున లభించిన సమ్మేళనాల ద్వారా ఈ గ్రహం మీద జీవం ఉందనే ఆధారాలు లభించాయి.

**2013లోనే.. :** క్యూరియాసిటీ రోవర్ 2013 మేలో అంగారక గ్రహం మీద 'ఎల్లో నైఫ్ బే' అనే ప్రాంతంలో డ్రిల్లింగ్ మొదలుపెట్టింది. పురాతన సరస్సులా కనిపించే ఎల్లో నైఫ్ బేను చూసి శాస్త్రవేత్తలు అబ్బురపడ్డారు. అందుకోసమే ఆ ప్రాంతంలో పరిశోధనలు మరింత ముమ్మరం చేశారు. సీనియర్ శాస్త్రవేత్త డేనియల్ గ్లావేన్ మాట్లాడుతూ.. 'ఇక్కడ ఎన్నో మిలియన్ సంవత్సరాలుగా నీరు ఉన్నట్టు ఆధారాలు ఉన్నాయి. కాబట్టి ఇక్కడ జీవరాశి బతికే అవకాశం ఉంది.' అని పేర్కొన్నారు.

# భద్రాద్రికి కొత్త శోభ

(మొదటి పేజీ తరువాయి)

శ్రీరామనవమి వేడుకలకు ఆహ్వానం అందించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల గతంలో భద్రాద్రి ఆలయ అభివృద్ధికి రూపొందించిన మాస్టర్ ప్లాన్ ను సీఎంకు వివరించారు. అభివృద్ధి పనులకు భూసేకరణ అడ్డంకిగా మారిందని తుమ్మల సీఎంకు వివరించారు. భూసేకరణ పనులు పూర్తి చేస్తే భద్రాద్రి ఆలయ అభివృద్ధికి ఎలాంటి ఆటంకం ఉండదని భద్రాద్రి ఆలయం భక్తులతో మరింత శోభిల్లుతోందని మంత్రి తుమ్మల పేర్కొన్నారు. మంత్రి తుమ్మల చొరవతో సీఎం రేవంత్ రెడ్డి భూసేకరణకు కావలసిన నిధులను మరుసటి రోజు విడుదల చేసి ఆలయ అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. భద్రాద్రి ఆలయ అభివృద్ధికి నిధులు విడుదల చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**నవ భద్రాద్రి...:** భారతదేశానికి తలమానికంగా దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాద్రి అభివృద్ధికి అడుగులు పడుతున్నాయి. అనేక ఏళ్లుగా పెండింగ్ లో ఉన్న భూసేకరణ సమస్యకు ఎట్టకేలకు మంత్రి తుమ్మల పరిష్కారం చూపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో నవ భద్రాద్రి దిశగా తుమ్మల కృషి చేస్తున్నారు. భూ సేకరణ తరువాయి అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. దక్షిణ అయోధ్యగా భద్రాద్రి ఆలయ కీర్తి ధ్వనించేలా అభివృద్ధి చేయనున్నారు.

**నమూనాలు సిద్ధం...** శ్రీరామచంద్రుడి ఆలయ అభివృద్ధికి శరవేగంగా అడుగులు పడుతున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్య వేక్షణలో భద్రాద్రి ఆలయం నూతన శోభ సంతరించుకొనుంది. ఆగమ పండితులు రూపొందించిన నమూనాలు మరియు సూచనల ప్రకారం అభివృద్ధి పనులను ప్రారంభించాలి అని మంత్రి తుమ్మల అధికారులను ఆదేశించారు. శరవేగంగా భూసేకరణ పనులు పూర్తిచేయాలని సూచించారు. యుద్ధ ప్రాతిపదికన షాపులు, ఇల్లు షిఫ్టింగ్ చేసేలా ఆదేశాలు జారీ చేశారు. శ్రీరామనవమి వేడుకలు అనంతరం నమూనాల ప్రకారం అత్యద్భుతంగా భద్రాద్రి ఆలయ పునర్నిర్మాణానికి అడుగులు పడనున్నాయి. మంత్రి సాకారం కానుంది.

# మరో మృతదేహం వెలికితీత



**ఎస్ఎల్‌బీసీ సొరంగంలో.. కుళ్లిన స్థితిలో..**

**ప్రాజెక్టు ఇంజినీర్ మనోజ్‌గా గుర్తింపు**

**యూపీలోని స్వగ్రామానికి తరలింపు**

**రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా అందజేత**

**నాగర్‌కర్నూల్, మార్చి 25:** ఎస్ఎల్‌బీసీ టన్నెల్ ప్రమాదంలో చిక్కుకున్న కార్మికుల్లో మంగళవారం మరొకరి మృతదేహం లభ్యమైంది. గత నెల 22న జరిగిన ప్రమాదంలో ఎనిమిది మంది కార్మికులు చిక్కుకోగా రెస్క్యూ బృందాలు నిర్విరామంగా శ్రమించి 16వ రోజున గురుప్రీత్‌సింగ్ మృతదేహాన్ని వెలికితీశారు. తాజాగా మంగళవారం తెల్ల వారుజామున టన్నెల్‌లోని డిథూ-1 ప్రాంతంలో మినీ జేసీబీ ద్వారా తవ్వకాలు జరుపుతున్న క్రమంలో మృతదేహం బయటపడింది. ప్రమాదం జరిగి సుమారు 33 రోజులు గడుస్తుడటంతో మృతదేహం కుళ్లిన స్థితిలో ఉంది. ర్యాట్ హోల్ మైనర్, సింగరేణి బృందాలు అత్యంత జాగ్రత్తగా మృతదేహాన్ని బయటకితీశాయి. మృతదేహం మెడలో చైన్, వస్త్రాలు ఆధారంగా ఉత్తరప్రదేశ్‌లోని సాఫీపూర్‌కు చెందిన ప్రాజెక్ట్ ఇంజినీర్ మనోజ్(51)గా గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి అక్కడి నుంచి ప్రభుత్వ అంబులెన్స్ ద్వారా స్వగ్రామానికి మృతదేహాన్ని తరలించారు. ప్రభుత్వం నుంచి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెక్కును ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్‌రెడ్డి బాధిత కుటుంబానికి అందజేశారు. ప్రస్తుతం సొరంగంలోని అదే ప్రాం తంలో మరికొంత మంది కార్మికుల ఆనవాళ్లు ఉన్నట్లుగా రెస్క్యూ టీం బృందాలు ప్రాథమిక నిర్ధారణకు వచ్చాయి. దీంతో అదే ప్రాంతంలో కడవర్ డాగ్స్ సహాయంతో సర్చింగ్ ఆపరేషన్ ముమ్మరం చేశారు. సహాయక చర్యలను నిలిపివేయాలని నిర్ణయానికి వచ్చిన తరుణంలో సీఎం రేవంత్‌రెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సీఎస్ శాంత కుమారి సమక్షంలో ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఏప్రిల్ 10 వరకు సహాయక చర్యలను కొనసాగించాలని నిర్ణయానికి వచ్చారు. ఈ నేపథ్యంలో మరుసటి రోజే మృతదేహం బయటపడటంతో సహాయక బృందాల్లో గట్టి నమ్మకం ఏర్పడిందని రెస్క్యూ బృందాలు పేర్కొన్నాయి. మరికొద్ది రోజుల్లోనే మిగిలిన ఆరుగురి కార్మికుల ఆనవాళ్లను గుర్తిస్తామని కలెక్టర్ బాదావత్ సంతోష్ ధీమా వ్యక్తం చేశారు.

# అన్నదాతలు ఆత్మహత్యలకు పాల్పడుతుంటే అందాల పోటీలా?

**నీటి ఎద్దడి నివారణ చర్యలు చేపట్టరా?: కేటీఆర్**

**హైదరాబాద్, మార్చి 25:** రాష్ట్రంలో 480 మంది రైతులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని, వేసవి సమయంలో నీటిఎద్దడి నివారణపై చర్యలు చేపట్టకుండా అందాల పోటీలు నిర్వహిస్తారా..? అని మాజీమంత్రి కేటీఆర్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. పర్యాటక శాఖ పద్దుపై జరిగిన చర్చలో కేటీఆర్ మాట్లాడుతూ.. ఫార్ములా ఈ కార్ రేస్ ద్వారా రూ.700 కోట్ల ఆదాయం వచ్చిందని, రూ.46 కోట్ల ఖర్చు చేస్తే రాద్ధాంతం చేసి రేస్ నిర్వహణ జరగకుండా చేశారని, ఇప్పుడు రూ.54 కోట్లతో మిస్ వరల్డ్ పోటీలు ఎలా నిర్వహిస్తారని నిలదీశారు. మిస్ వరల్డ్ పోటీల ద్వారా ఆదా యం ఎలా వస్తుందో, కొలువులు ఎలా వస్తాయో పర్యాటక శాఖ మంత్రి వివరించాలని డిమాండ్ చేశారు. మిస్ వరల్డ్, మిస్ యూనివర్స్ పోటీలు అవుట్ డేటెడ్ అయ్యాయని చెప్పారు. ఇదే మంత్రి, బీఆర్ఎస్ హయాంలోనూ పర్యాటక మంత్రిగా ఉన్నారని అన్నారు. అంబేద్కర్ విగ్రహాన్ని చూడటానికి ఏప్రిల్ 14 నుంచి అయినా పర్యాటకులను ఆహ్వానించాలని సూచించారు. తాము ఓఆర్ఆర్ టీవోటీ పద్ధతిలో 33 సంవత్సరాలు లీజ్‌కు ఇస్తే ప్రశ్నించినవారు, ఇప్పుడు పర్యాటక శాఖకు చెందిన భూములను 99 సంవత్సారాల లీజుకు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.

# మేము 26 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం!

**ఒక్క పోస్టు భర్తీ చేయలేదని నిరూపించగలరా?**

**మంత్రి శ్రీధర్ బాబుకు హరీశ్‌రావు సవాల్**



**హైదరాబాద్, మార్చి 25:** బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేదని నిరూపించగలరా అని మంత్రి శ్రీధర్ బాబుకు ఎమ్మెల్యే హరీశ్ రావు సవాల్ విసిరారు. అసెంబ్లీలో మంగళవారం విద్యాశాఖ పద్దుపై జరిగిన చర్చలో హరీశ్ రావు మాట్లాడారు. మంత్రి శ్రీధర్ బాబు తన పేరును ప్రస్తావించారు కాబట్టి సభ రికార్డులను సవరించడానికి తాను మాట్లా డుతున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్ హ యాంలో ఒక్క టీచర్ రిక్రూట్‌మెంట్ జరగలేదని సత్య దూరమైన మాటలు మాట్లాడుతున్నారని విమర్శించారు. తమ హయాంలో మొత్తం 26 వేల ఉపాధ్యాయ నియామకాలు జరిగాయని.. అందులో 8 వేల ఉద్యోగాలు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ద్వారా, గురుకులాల ద్వారా 18 వేల నియామకాలు చేపట్టినట్లు గుర్తుచేశారు. తాము 26 వేల టీచర్ పోస్టులను భర్తీ చేస్తే.. ఒక్కటి కూడా భర్తీ చేయలేదని మాట్లాడడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మూతపడ్డ 1913 ప్రభుత్వ స్కూళ్ల గురించి మాట్లాడకుండా..79 స్కూళ్లు తెరిపించామని శ్రీధర్ బాబు పేర్కొనడం హాస్యాస్పదమన్నారు.

# కుప్పకూలిన విద్యావ్యవస్థను సరిచేస్తున్నాం

**మంచి చేద్దామన్నా వారి మంత్రులను కేసీఆర్ చేయనీయలేదు**

**11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేశాం: మంత్రి శ్రీధర్‌బాబు**



**హైదరాబాద్, మార్చి 25:** గత పదేళ్లలో కుప్పకూలిన విద్యావ్యవస్థను సరిచేస్తున్నా మని శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. తమ ప్రభు త్వానికి విద్యా, వైద్యం ప్రధానమని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం అసెంబ్లీలో విద్యాశాఖ పద్దులపై జరిగిన చర్చలో బీఆర్ఎస్ సభ్యులు చేసిన వ్యాఖ్యలపై మంత్రి శ్రీధర్ బాబు స్పందించారు. రాష్ట్రంలో 79 అదనపు పాఠశాలలను తమ ప్రభుత్వం పునరుద్ధరించి నట్లు వివరించారు. ప్రభుత్వ విద్యావ్యవస్థ బలోపేతం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రులుగా పనిచేసిన కడియం శ్రీహరి, సబితా ఇంద్రారెడ్డి అప్పటి సీఎం కేసీఆర్‌ను కలిసి సూచనలు చేసినప్పటికీ ఆయన స్పందించలేదని వెల్లడించారు. విద్యా రంగానికి మంచి చేద్దామని భావించినప్పటికీ కేసీఆర్ వల్ల ప్రయత్నం బెడిసి కొట్టిందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ ద్వారా 11 వేల టీచర్ పోస్టులను భర్తీ చేసినట్లు గుర్తుచేశారు. విద్యా వ్యవస్థను సరిచేసేందుకు కాస్త సమయం పడుతుందని తెలిపారు.



# వార్షికోత్సవమా?

## ఉన్నత ధర్మాసనాల తీర్పులను ఎలా తిరిగి రాయగలం?

**ఫిరాయింపులపై నిర్ణయానికి తగిన సమయం అంటే ఎమ్మెల్యేల పదవీకాలం ముగిసేవరకా!**

**పార్టీ ఫిరాయింపుల కేసులో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు.. విచారణ ఏప్రిల్ 2కు వాయిదా**

**న్యూఢిల్లీ, మార్చి 25:** పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిం దా అని సుప్రీంకోర్టు ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేల అనర్హత కేసులో మంగళవారం సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి తరఫు న్యాయవాది సుంద రం వాదనలు వినిపించారు. గతంలో హైకోర్టు సింగిల్ బెంచ్ ఇచ్చిన జడ్జిమెంట్‌ను ప్రస్తావిస్తూ.. పార్టీ ఫిరా యించిన ముగ్గురు ఎమ్మెల్యేలపై వేర్వేరుగా ఫిర్యాదు చేసినా స్పీకర్ స్పందిం చలేదని అత్యున్నత న్యాయస్థానం దృష్టికి తెచ్చారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల్లో ఒకరు కాంగ్రెస్ తరఫున ఎంపీ ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయారని, అయినా ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారని న్యాయవాది తెలిపారు. ఈ విష యాలపై తెలంగాణ హైకోర్టులో కూడా పిటిషన్ వేసినట్టు గుర్తుచేశారు. నాలుగు వారాల్లో షెడ్యూల్ ఖరారు చేయాలని సింగిల్ జడ్జి తీర్పు ఇచ్చిన విషయాన్ని సైతం ప్రస్తావించారు. తగి న సమయం అంటే ఎమ్మెల్యేల పదవీ కాలం ముగిసేవరకా? అని ధర్మాసనం ప్రశ్నించింది. పార్టీ మారిన ఎమ్మెల్యేలకు స్పీకర్ నోటీసులు ఇవ్వలేదని, ఈ విషయంపై ధర్మాసనం వ్యాఖ్యలు చేసిన తర్వాతే ఇచ్చారని న్యాయవాది సుందరం కోర్టు దృష్టికి తీసుకొచ్చారు. మూడు వారాల్లో సమాధానం ఇవ్వాలని నోటీసులు ఇచ్చారని కానీ నోటీసులు ఎటు వెళ్లాయో తెలియద ని న్యాయవాది ధర్మాసనానికి తెలియజేశారు. తాము ఫిర్యాదు చేసి సంవత్సర మైనా స్పీకర్ ఇంకా షెడ్యూల్ చేయలేదని చెప్పారు. ఈసమయంలో సుప్రీం జడ్జి గవాయ్ కలుగజేసుకుని పార్టీ ఫిరాయింపులకు వార్షికోత్సవం అయ్యిం దా? అని వ్యాఖ్యానించారు. ఇలాంటి వ్యవహారాల్లో రాజ్యాంగ ధర్మాసనాల తీర్పులు ఉన్నాయని గవాయ్ ధర్మాస నం తెలిపింది. ఎప్పటిలోగా తేల్చాలనే విషయంలో గత తీర్పులు స్పష్టంగా చెప్పలేదని, అలాంటప్పుడు ఆ తీర్పును కాదని ఎలా ముందుకు వెళ్లగలమని చెప్పింది. ఉన్నత ధర్మాసనాల తీర్పుల ను ఎలా తిరిగి రాయగలమని ప్రశ్నించింది. స్పీకర్ క్వాసీ జ్యూడిషియరీ అధి కారాలతో ఉన్నారని, ఆయన రాజ్యాంగాన్ని పరిరక్షించాలని అన్నారు. అది జర గడం లేదని భావిస్తే హైకోర్టు, సుప్రీంకోర్టులను ఆశ్రయించడానికి రాజ్యాంగం అవకాశం కల్పించిందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ కేసులో కౌంటర్ దాఖలు చేయడానికి మరికొంత సమ యం కావాలని కోరిన ప్రతివాదులైన ఎమ్మెల్యేలపై ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. తమ దగ్గర డిలే ట్యాక్టిక్స్ అమలు చేయవద్దంటూ మండిపడింది. తదుపరి విచారణ ఏప్రిల్ 2కు వాయిదా వేసింది. ఇదిలా ఉండగా పార్టీ ఫిరాయింపుల ఎమ్మెల్యేల్లో ప్రతివాదిగా ఉన్న పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తాను పార్టీ మారలేదంటూ కౌంటర్ దాఖలు చేయడం గమనార్హం.

# చిట్టీల పుల్లయ్య అరెస్ట్

**హైదరాబాద్‌లో చిట్టీల పేరిట రూ.100 కోట్లు వసూలుచేసి పరార్**

**దాదాపు 1,500 మందిని మోసం చేసిన నిందితుడు**

**బెంగళూరులో కుటుంబంతో సహా అదుపులోకి..**



**హైదరాబాద్‌సిటీ బ్యూరో, మార్చి 25:** నగరంలో చిట్టీల పేరిట దాదాపు రూ. 100 కోట్లు వసూలు చేసి పరారైన పుల్లయ్య అనే వ్యక్తిని సీసీఎస్ పోలీసులు అరెస్ట్ చేశారు. అతడితో పాటు అతడి కుమారుడు రామాంజనేయు లు బెంగళూరులో ఉన్నట్లు గుర్తించిన పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని హైదరాబాద్‌కు తరలించారు. ప్రస్తుతం వారిని విచారిస్తున్నారు. వారిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు పంపే అవకాశముందని తెలుస్తోంది. పోలీసులు కస్టడీకి తీసుకున్న తర్వాత పూర్తి వివరాలు బయటకు వచ్చే అవకాశం ఉంది.

**అధిక వడ్డీ ఆశచూపి..:** ఏపీలోని అనంతపురానికి చెందిన పుల్లయ్య అనే వ్యక్తి 20ఏండ్ల కింద నగరానికి ఉపాధి కోసం వచ్చాడు. తాపీమేస్త్రీగా పనిచేస్తూ ఎస్సార్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని బీకేగూడ రవీంద్రనగర్ కాలనీలో చిన్న ఇంటిలో అద్దెకు ఉండేవాడు.ఆ తర్వాత చిట్టీలు నడుపడం ప్రారంభించాడు. మొదట్లో రూ. 5 లక్షల నుంచి రూ. 50 లక్షల వరకు చిట్టీలు నడిపేవాడు. చిట్టీ ముగిసిన వారి నుంచి డబ్బులను వడ్డీకి తీసుకుని, ఎక్కువ వడ్డీ ఇస్తానని ఆశ చూపి ఆ డబ్బులను కూడా తన వద్దే ఉంచుకునేవాడు. కొద్దికాలంలోనే అదే ఏరియాలో పెద్ద బిల్డింగ్ కట్టాడు. ఈ క్రమంలో గత ఫిబ్రవరి 25న చిట్టీలు వేసిన వారికి డబ్బులు ఇస్తామని చెప్పి ఆ రోజు నుంచి పుల్లయ్య, అతడి కుటుంబసభ్యులు కనిపిం చకుండా పోయారు. నగరానికి చెందిన దాదాపు 1,500 మంది పుల్లయ్య దగ్గర చిట్టీలు వేశారు. పుల్లయ్య చెప్పిన సమయానికి అతడి ఇంటికి వచ్చిన బాధితులు తాళం వేసి ఉండడంతో లబోదిబోమన్నారు. అనంతరం నాలుగైదు రోజుల పాటు అతడి ఇంటి వద్దకు వచ్చిన బాధితులు తీవ్ర ఆవేదన చెందారు. అనంతరం బాధితులు సీసీఎస్ పోలీసులను ఆశ్రయించగా, విచారణ జరిపిన పోలీసులు పుల్లయ్య, అతడి కుమారుడు రామాంజనేయులును బెంగుళూరులో అదుపులోకి తీసుకున్నారు. కాగా నగరంలో వసూలు చేసిన డబ్బులతో బెంగుళూరులోని పలువురు బిల్డర్లకు పుల్లయ్య పెట్టుబడి రూపంలో డబ్బులు ఇచ్చినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

# లిక్కర్ వార్

(మొదటి పేజీ తరువాయి)

పెంచుకుంటామన్నారు.

**ఉల్టాచోర్ కొత్వాల్‌కో డాంటే: జూపల్లి**

2014లో రూ. 9వేల కోట్లు ఉన్న మద్యం ఆదాయాన్ని.. బీఆర్ఎస్ ప్రభుత్వం ఊహించని విధంగా పెంచేసిందని మంత్రి జూపల్లి చెప్పా రు. బీఆర్ఎస్ తీరు ఉల్టాచోర్ కొత్వాల్‌కో డాంటే అనే విధంగా ఉందన్నా రు. 2023లో తాము అధికారంలోకి వచ్చేలోగానే ఎక్సైజ్ ఆదా యం రూ.34 వేల కోట్లకు పెరిగిందని.. ఇలా ఎలా సాధ్యమో చెప్పాలన్నారు. చట్టవిరుద్ధంగా బెల్ట్ షాపులను పెంచి, వాటి ద్వారా అక్రమంగా మద్యం అమ్మించారని ఆరోపించా రు. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం స్మగ్లింగ్ ఆపడానికి దాడులు చేస్తోందని, ఫామ్‌హౌస్‌లలో మద్యం తాగడాన్ని నిషేధించిందని తెలిపారు. రూ. 12వేల కోట్ల ఆదాయాన్ని ఎలా పెంచుతారని ప్రశ్నిస్తున్న బీఆర్ఎస్ సభ్యులు.. వారు రూ. 34 వేల కోట్లకు (పదేళ్లలో 400శాతం) ఎలా పెంచారో సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. మీ మొహం ఎక్కడ పెట్టుకుంటారు అని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

# 3న ముహూర్తం!

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం హైదరాబాద్‌కు తిరిగొచ్చారు. మంత్రి వర్గ విస్తరణ, పీసీసీ కార్యవర్గ కూర్పుతో పాటు నామినేటెడ్ పదవుల భర్తీ, పార్టీ బలోపేతానికి సంబం ధించిన అంశాలపై చర్చించేందుకు అధిష్ఠానం పెద్దలతో పిలుపు తో.. సీఎం రేవంత్‌రెడ్డి, మహేష్‌కుమార్‌గౌడ్, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సోమవారం ఢిల్లీకి వెళ్లారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో సమావేశమై చర్చించారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్‌గౌడ్ ఢిల్లీలోనే ఉన్నారు. మంగళవారం రాష్ట్రానికి చెందిన ఎంపీలతో సమావేశమై.. రాష్ట్రానికి రావాల్సిన నిధులపై చర్చించినట్లు తెలిసింది.

# స్పీకర్ వ్యాఖ్యలతో మనోవేదన

(మొదటి పేజీ తరువాయి)

తాను పలికిన మాటలను సునీత తప్పుగా అర్థం చేసుకున్నారన్నారు. సునీత మాట్లాడుతున్న సమయంలో ఇరు వైపుల నుంచి రన్నింగ్ కామెంటరీ రావడంతోనే ఆ వ్యాఖ్యలు చేశానని, ఆమెను ఉద్దేశించి కాదని స్పీకర్ వివరణ ఇచ్చారు. ఒకవేళ తన వ్యాఖ్యలు సునీతను బాధించి ఉంటే వాటిని వెనక్కి తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు. వివాదానికి తెర పడింది.

# ఐదుగురు మావోయిస్టుల ఎన్‌కౌంటర్

**భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 25:** ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం మరోమారు రక్త మోడింది. మంగళవారం బీజాపూర్, దంతెవాడ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మావోయిస్టులు మృతి చెందారు. భద్రతా దళాలు పెద్దఎత్తున ఆయుధసామగ్రిని స్వాధీనం చేసుకున్నాయి. ఇన్సాస్ 303, 315 తుపాకులు లభించినట్టు తెలుస్తోంది. 'బీజాపూర్-దంతెవాడ జి ల్లాల సరిహద్దు అడవుల్లో చాలామంది నక్సల్స్ ఉన్నారన్న సమాచారంతో డీఆర్‌ఎఫ్ బలగాలు, యాంటీ నక్సల్స్ ఆపరే షన్‌ను ప్రారంభించాయి' అని పోలీసు లు తెలిపారు. ఈ కాల్పుల్లో మావోయిస్టు నాయకుడు డీకేఎస్ సీఎం సుధీర్ అలియాస్ సుధాకర్ అలియాస్ మురళి మృతి చెందినట్లు తెలుస్తోంది. సుధాకర్ వరంగల్‌కు చెందిన వ్యక్తి. 30 మంది మావోయిస్టులను మట్టుబెట్టి వారం కూడా గడవకముందే భద్రతా దళాలు మరో విజయం సాధించాయి. ఆపరేషన్ కొనసాగుతున్నట్టు పోలీసులు తెలిపా రు. ఈ ఏడాది ఛత్తీస్‌గఢ్‌లో 90మంది నక్సల్స్ మృతిచెందారని తెలుస్తోంది.

# జీవితాన్ని ప్రేమించండి - మత్తును దూరంగా ఉంచండి

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి

ఎల్బీనగర్, వాయిస్ టుడే: జిల్లా న్యాయ సేవాసంస్థ, లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో మంగళవారం సరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో మాదకద్రవ్యాల వలన కలిగే దుష్పలితాల గూర్చి ప్రవేట్ స్కూల్ విద్యార్థులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి ,ఇతర న్యాయమూర్తులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ ఇష్టమైన పదార్థాలు తినడం, మనసుకు నచ్చిన సంగీతం వినడం వలన ఎంత ఆనందం కలుగుతుందో,అలాంటి సంతోషం, ధైర్యం, ఆత్మవిశ్వాసం వంటి భావనలు మాదకద్రవ్యాల వలన కలిగి ఆనంద డోలికల్లో తేలియాడేలా మాదకద్రవ్యాలు ప్రేరేపిస్తాయన్నారు. ఒకసారి తీసుకున్నాక వాటి ప్రభావం తగ్గగానే తిరిగి మాదకద్రవ్యాలు సేవించే వరకు కుదురుగా నిలబడనీయవు, క్రమంగా మనసును, మనిషిని పూర్తిగా లోబర్చుకుంటాయన్నారు.

రంగారెడ్డి జిల్లా ఫస్ట్ అడిషనల్ జడ్జి డాక్టర్ పట్టాభి రామారావు మాట్లాడుతూ..... మారకద్రవ్యాలు ఆరోగ్యానికి , సమాజానికి, దేశానికి అపాయం కలిగిస్తాయన్నారు. మత్తు పదార్థాలు సేవించడం వలన వ్యక్తి శారీరకంగా, మానసికంగా నష్టపోతారన్నారు. మత్తు పదార్థాలు మనిషి గుండె, కాలేయం, మెదడు, ఊపిరితిత్తులను తీవ్ర ప్రభావితం చేస్తాయన్నారు. మత్తు పదార్థాల వలన అసాంఘిక



కార్యక్రమాలు పెరిగే అవకాశం ఉందన్నారు.

తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శ్యాండిల్య ఐపీఎస్ మాట్లాడుతూ.... పిల్లలకు స్వాతంత్రం ఇవ్వడమే కాదు, దాన్ని వాళ్ళు ఎలా వినియోగించుకుంటున్నారో అన్న విషయంపై తల్లిదండ్రులు దృష్టి సారించాలన్నారు. పిల్లలు సమాజంలో జరిగే మంచికన్నా చెడుకే అధిక ప్రాధాన్యత వచ్చే అవకాశం ఉందన్నారు.ఏది మంచి, ఏది చెడు అని తల్లిదండ్రులే పిల్లలకు విడమర్చి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబురావు, లయన్స్ క్లబ్ గవర్నర్ గంప నాగేశ్వరరావు, మల్టిపుల్ కౌన్సిల్ చైర్మన్ రాజిరెడ్డి, మల్టిపుల్ లియో కోఆర్డినేటర్ శ్రీనివాస్ రెడ్డి, పావనీయ విద్యాసంస్థల డైరెక్టర్ వసుధ, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొని పిల్లలకు తమ అమూల్యమైన సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.



## నాలాలలో చెత్త వేయొద్దు....

**కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ**

సికింద్రాబాద్, మార్చి 25 (వాయిస్ టుడే ప్రతినిధి): నాలాలో చెత్త వేయ కూడదని నాలాలో చెత్త వేయడం ద్వారా వర్షాలు కురుస్తే మళ్ళీ అవి రివర్స్ లో మన ఇండ్లలోకి వస్తాయని కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ ప్రజలకు సూచించారు. మంగళవారం రోజు అన్న నగర్ లో పర్యటించి నాలాను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... నాలాలో చెత్త వేసే వారిని గుర్తించి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాలా లోని మట్టిని పూటిక తీస్తామని అన్నారు. ఎప్పటికప్పుడు అధికారులు,మేము ప్రజలకు అందుబాటులోనే ఉంటున్నామని ఎలాంటి సమస్య ఉన్న మా దృష్టికి తీసుకురావాలని స్థానికులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జి హెచ్ ఎం సి డి ఈ సువర్ణ, ఏ ఈ కౌశిక్,బి అర్ ఎస్ నాయకులు లక్ష్మి, శ్రీకాంత్, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఓయూ సర్క్యులర్ అంశంపై ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్‌కు ఓయు విద్యార్తుల వినతి



సికింద్రాబాద్, మార్చి 25 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓయూలో ఉద్యమాలను నిషేధిస్తూ ఓయు యంత్రాంగం ఇచ్చిన సర్క్యులర్ రద్దు కొరకు కృషి చేయాలని కోరుతూ తెలంగాణ శాసన మండలి సభ్యులు బల్మూరి వెంకట్ కు ఓయూ విద్యార్థి సంఘాల నాయకులు వినతి పత్రం అంద జేశారు. శాసన మండలిలో సర్క్యు లర్ రద్దు కొరకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఎమ్మెల్సీ నీ కలిసిన వారిలో జార్జిరెడ్డి పిడి ఎస్ యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.నాగేశ్వర రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్ .సు మం త్, ఓయూ ప్రధాన కార్య దర్శి రుక్మత్ పాషా, ఓయూ నాయకులు సంతోష్ తది తరులు ఉన్నారు.

## ఆర్టిజన్స్ కార్మికులను ఆర్థిక భారం పడని కన్వర్షన్ చేయాలి

**కార్మికులకు ఉద్యోగ భద్రత ఏర్పడుతుంది....**

**తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ సభ.....**



సికింద్రాబాద్, మార్చ్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ విద్యుత్ సంస్థలైన ట్రాన్స్కో జెన్కో డిస్కమ్స్ లో దాదాపు 20 వేల మంది ఆర్టిజన్స్ పనిచేస్తున్నారని తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ చైర్మన్ కె ఈశ్వర్ రావు అన్నారు. కార్మికుల విద్యార్హతను బట్టి జేఎల్ఎం, జేపీఏ, జూనియర్ అసిస్టెంట్, సబ్ ఇంజనీర్, ఆఫీస్ సబార్డినేటర్ గా కన్వర్షన్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం తెలంగాణ విద్యుత్ ఆర్టిజన్స్ కన్వర్షన్ జేఏసీ ఆధ్వర్యంలో ఇందిరాపార్క్ ధర్నా చౌక్ లో స్టేట్ కన్వీనర్ ఎంఏ వజీర్ అధ్యక్షతన సభ జరిగింది. ఈ సభకు జేఏసీ చైర్మన్ కే ఈశ్వర్ రావు హాజరై మాట్లాడుతూ... విద్యుత్ సంస్థలో పనిచేస్తున్న 20 వేల మంది ఆర్టిజన్స్ కార్మికుల విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయడానికి ఎటువంటి ఆర్థిక భారం పడనప్పుడు కన్వర్షన్ చేయడానికి ప్రభుత్వం కు వచ్చిన ఇబ్బందులు ఏమిటని ప్రశ్నించారు. కన్వర్షన్ చేయడం వల్ల ప్రభుత్వం యాజమాన్యంపై ఆర్థిక భారం పడదని దీంతో కార్మికులకు ఉద్యోగ భద్రత ఏర్పడుతుందన్నారు. ఇప్పటి వరకు విద్యుత్ సంస్థలో పనిచేస్తూ విధి నిర్వహణలో ఆర్టిజన్స్ కార్మికుల ప్రాణాలు కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కోటి 80 లక్షల మంది వినియోగదారులకు కింది స్థాయిలో ఆర్టిజన్స్ గా పనిచేస్తూ సేవలందిస్తున్నారని కాబట్టి ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి వీరి విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని కోరారు. లేని పక్షంలో మరిన్ని పోరాటాలు చేయడానికి జేఏసీ సిద్ధంగా ఉందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# సురక్షిత ప్రయాణానికై అదనపు భద్రతా చర్యలు

## దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్

సికింద్రాబాద్, మార్చి 25 (వాయిస్ టుడే ప్రతినిధి): రెండు రోజుల క్రితం ఎంఎంటీఎస్ రైల్లో జరిగిన సంఘటన దృష్టిలో పెట్టుకొని దక్షిణ మధ్య రైల్వే.. నగరం సబర్బన్ విభాగాలలో ప్రయాణించే ప్రయాణీకులకు భద్రతను పెంచే దిశగా చర్యలకు ఉపక్రమించింది. అందుకుగాను మంగళవారం రోజు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించి ప్రయాణీకులకు భద్రతను పెంచడంపై సూచనలు జారీ చేశారు. భద్రత కల్పనలో ఎటువంటి రాజీ లేకుండా పటిష్టంగా అన్ని చర్యలను అమలు చేయాలని ఆయన అధికారులకు సూచించారు. రైళ్లలో ముఖ్యంగా మహిళల కంపార్ట్‌మెంట్లు, ఎమ్.ఎమ్.టి.ఎస్ రైళ్లలో ఎక్కువ మంది మహిళా రైల్వే ప్రొటెక్షన్ ఫోర్స్ (ఆర్.పి.ఎఫ్) & ప్రభుత్వ రైల్వే పోలీస్ (జి.ఆర్.పి) సిబ్బందిని మోహరించాలని, ముఖ్యంగా అర్ధరాత్రి, తెల్లవారుజామున ఆర్.పి.ఎఫ్ & జి.ఆర్.పి సిబ్బంది క్రమం తప్పకుండా గస్తీ నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.

ఎమ్.ఎమ్.టి.ఎస్ రైళ్లతో సహా అన్ని మహిళా కోచ్‌లలో, ప్రముఖ ప్రదేశాలలో అత్యవసర ఫోన్ నంబర్‌లను ప్రదర్శించాలని నిర్ణయించారు. రైల్వే స్టేషన్లలో పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ప్రకటనల ద్వారా క్రమం తప్పకుండా అవగాహన ప్రచారాలను చేపట్టడం, రైల్వే ప్రాంగణంలో పోస్టర్‌ల ను ప్రదర్శించడం, భద్రతా చర్యలు, హెల్ప్‌లైన్ నంబర్‌లు, అనుమానాస్పద ప్రవర్తనను గమనించినప్పుడు ఎలా తెలియజేయాలో ప్రయాణీకులకు అవగాహన కల్పించడానికి డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో సంబంధిత సమాచారాన్ని పంచుకోవడంపై సూచనలు ఇవ్వబడ్డాయి. మహిళలపై జరిగే



నేరాలపై తక్షణ స్పందన మరియు దర్యాప్తు కోసం ఆర్‌పిఎఫ్, జిఆర్‌పి సిబ్బంది మధ్య సమన్వయాన్ని బలోపేతం చేయడం, ఉమ్మడి టాస్క్‌ఫోర్స్‌లను ఏర్పాటు చేయడంపై నిర్ణయం తీసుకున్నారు.

ఎమ్.ఎమ్.టి.ఎస్ రైళ్లలో నిరంతరం సంచరించాలని, మహిళా ప్రయాణీకులను ప్రభావితం చేసే భద్రతా లోపాలను క్షుణ్ణంగా విశ్లేషించాలని, ఎమ్.ఎమ్.టి.ఎస్ విభాగాలతో పాటు సమస్యాత్మక మార్గాలపై ప్రత్యేక దృష్టి సారించాలని మేరీ సహేలి బృందాలకు ఆదేశాలు జారీ చేయబడ్డాయి. ముఖ్యమైన రై ళ్ళు కీలక విభాగాలను తప్పనిసరిగా తనిఖీ చేయడం, ఎస్కార్ట్ చేయడం, ఫిర్యాదులు, నేర చరిత్ర ఆధారంగా రైళ్లలో సాధారణ దుస్తుల (మఫ్టీ)లో అధికారులను మోహరించడం అమలు చేయబడుతుందన్నారు. రైల్వే చట్టం ప్రకారం మద్యం తాగిన ప్రయాణీకులను మహిళా కోచ్‌లలో ప్రయాణించే పురుషులను తనిఖీ చేయడానికి, వారిని రైలు నుండి దించడానికి తరచుగా డ్రైవ్‌లు నిర్వహించాలని స్టేషన్ అధికారులకు సూచించడమైనది. నేరాలను అరికట్టేందుకై రైళ్లలో, స్టేషన్లలో అధిక లైటింగ్ను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. ఒంటరి మహిళా ప్రయాణీకులు ప్రయాణించే కోచ్‌లపై మరింత నిఘా ఉంచాలని భద్రతా చర్యల గురించి వారికి అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించడమైనది.

**మహిళల భద్రతను పెంపొందించడానికి భవిష్యత్తు ప్రణాళికలు:**

1. ఆర్.పి.ఎఫ్/జి.ఆర్.పి సిబ్బంది నిజ-సమయ పర్యవేక్షణతో అన్ని కంపార్ట్‌మెంట్లలో సి.సి.టి.వి కెమెరాల ఏర్పాటు.
2. ప్రయాణీకులకు భద్రతా సందేశాలు, ముఖ్యమైన భద్రతా సమాచారాన్ని తెలియజేయడానికి రైళ్ల లోపల డిస్ప్లే స్క్రీన్‌లను ఏర్పాటు.
3. ప్రతి మహిళా కోచ్‌లో కంట్రోల్ రూమ్ మరియు రైలు గార్డుకు అనుసంధానించబడిన సులభంగా యాక్సెస్ చేయగల పానిక్ బటన్‌ల అమరిక.
4. ఇప్పటికే ఉన్న భద్రతా హెల్ప్‌లైన్ 139ని వన్-ట్యాప్ ఎస్.ఓ.ఎస్ ఎంపికను కలిగి ఉన్న మొబైల్ యాప్‌తో అనుసంధానించడానికి అన్వేషణ .
5. మహిళా ప్రయాణికుల ఫిర్యాదులు మరియు అత్యవసర పరిస్థితులను వెంటనే పరిష్కరించడానికి మహిళా ఆర్.పి.ఎఫ్ సిబ్బంది నిర్వహించే వాట్సాప్ గ్రూపులు. ప్రయాణ సమయంలో వారి సమస్యలను పరిష్కరించడానికి మహిళా ప్రయాణికుల నుండి అభిప్రాయల సేకరణ .
6. మద్యం సేవించిన ప్రయాణీకులను అక్కడికక్కడే పరీక్షలు నిర్వహించడానికి మరియు వారిపై చర్యలు తీసుకోవడానికి ఆర్.పి.ఎఫ్ సిబ్బందికి బ్రీత్ అనలైజర్‌లను అందజేయడం.



## వర్కాల సూర్యనారాయణను సన్మానించిన గ్లోబల్ బిజినెస్ నెట్‌వర్క్

ఎల్బీనగర్, వాయిస్ టుడే: తాను చేస్తున్న సేవలను నిరంతరం కొనసాగిస్తానని శ్రీశైలంలోని అఖిల భారత భక్త మార్కండేయ పద్మశాలీయుల నిత్యాన్నదాన సత్రం అధ్యక్షులు, సంఘ సేవకులు వర్కాల సూర్యనారాయణ అన్నారు. గ్లోబల్ బిజినెస్ నెట్‌వర్క్ ఆధ్వర్యంలో వివిధ రంగాల్లో సేవలు అందిస్తున్న వారిని ఘనంగా సన్మానించారు. ఇందులో భాగంగా వర్కాల సూర్యనారాయణను గ్లోబల్ బిజినెస్ నెట్‌వర్క్ నిర్వాహకులు కడారి శ్రీధర్ తదితరులు శాలువతో సత్కరించి షీల్డును బహూకరించారు. ఈ సందర్భంగా వర్కాల సూర్యనారాయణ మాట్లాడుతూ శ్రీశైలంలో పద్మశాలి నిత్యాన్నదాన సత్రం ద్వారా, ఇతర సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా విశేష సేవలందిస్తున్నామని తెలిపారు. తమ సేవలను గుర్తించి పలు సంస్థలు తమను అవార్డులతో సత్కరించారని వివరించారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.



## ఘనంగా ఉగాది పురస్కారాలు బెండకాయ షార్ట్ ఫిల్మ్ సాంగ్ రిలీజ్

రవీంద్ర భారతిలో ఆదివారం సూర్య చంద్ర సాంస్కృతిక సంస్థ అధ్వర్యంలో ఉగాది పురస్కారాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమణికి ముఖ్య అతిధులు గా తెలంగాణ రాష్ట్ర తొలి అసెంబ్లీ స్పీకర్ మధుసూదన్‌చారి ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమణికి హాజరయ్యారు. సూర్యచంద్ర వ్యవస్థాపక అధ్యక్షుడు పల్లె మోహన్ చంద్ర సభకు అధ్యక్షత వహించగా, విశ్రాంత న్యాయమూర్తి బూర్గుల మధుసూదన్, రచయిత సముద్రాల శ్రీదేవి, పొన్న రాజేంద్ర కుమార్, చార్టర్డ్ అకౌంటెంట్ పి.వి. నారాయణరావు, నటుడు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన వీ3 న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్ కాచం సత్యనారాయణ అవార్డ్స్ గ్రహీతలను అభినందించారు.ఉగాది పురస్కారాలు అనూష, డాక్టర్ కిషోర్ కుమార్, శ్రీనివాస్ రావు, నాగప్రణతి భరద్వాజ్, నాట్య గురువు లలిత పద్మిని, జ్యోతిష్య ప్రపూర్ణ ఆసురి గోపాల్ అయ్యంగార్, నటుడు రామలింగం, ఎల్లేశ్వరి, తమిళ, మధుసూదన్తడితరులు పురస్కారాలు అందుకున్నారు.బెండకాయ షార్ట్ ఫిల్మ్ నటీనటుల పరిచయవేదిక, అంతర్జాతీయ మెజీషియన్ బి.ఎల్.ఎన్. రాజు మేజిక్ షో, యోగా ప్రదర్శనలుఅందరినీలరిపచేశాయి.మోహన్ చంద్ర రచించి, హీరోగా నటించిన బెండకాయ షార్ట్ ఫిల్మ్ తెలంగాణ రాష్ట్ర తొలి అసెంబ్లీ స్పీకర్ మధుసూదన్ చారి చే సాంగ్ను విడుదల చేయబడింది.



## ఆకట్టుకున్న నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్ సైన్స్ ఫెయిర్

నల్లకుంట, మార్చ్ 25 ( వాయిస్ టుడే ) హైదరాబాద్ నల్లకుంట కేర్ మోడల్ హై స్కూల్లో అటల్ టింకరింగ్ సైన్స్ ల్యాబ్ ను నల్లకుంటా కార్పొరేటర్ అమృత ప్రారంభించారు. ఈ సైన్స్ ఫెయిస్ లో విద్యార్థులు టెక్నీకల్ స్కిల్స్ తో ఆటో మిషన్స్ , స్మార్ట్ బ్రిడ్జి , బ్యాటరీ వెహికిల్స్ , ప్రివెంట్ ఆక్సిడెంట్స్ వంటి పలు ప్రాజెక్టు లు తయారు చేశారు. సునీత విలియమ్స్ స్పేస్ కి వెళ్లి వచ్చిన సంఘటనలు విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు చూపించారు. ఇంటర్ నేషనల్ స్పేస్ స్టేషన్ లో ఆస్ట్రోనాట్స్ లైఫ్ ఎలా ఉంటుందో వివరించారు. టెక్నాలజీ మానవ జీవితంలో భాగమైందని నూతన టెక్నాలజీని అందిపుచ్చుకొని భవిష్యత్తులో విద్యార్థులు రాణించాలని కేర్ మోడల్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ఆవుల పద్మ అన్నారు. సాంకేతిక రంగంలో పిల్లలు సొంత ఆలోచనలతో కొత్త ఆవిష్కరణలతో ముందుకు సాగాలని పేర్కొన్నారు. పిల్లలకు అప్డేటెడ్ నాలెడ్జ్ ఇవ్వడమే తమ స్కూల్ లక్ష్యం అని ప్రిన్సిపాల్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టీచర్లు శిరీష , నిర్మల , మాన్సీ జైన్ తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గున్న సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత యాదవ్..

జూబ్లీహిల్స్ 25 మార్చ్ (వాయిస్ టుడే): సోమాజిగూడ డివిజన్ ఎల్లారెడ్డి గూడ మొహమ్మదియా మస్జిద్ లొ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందు లొ హాజరై ఉపవాసం విరమించిన వారికీ అన్నం వడ్డించిన సోమాజిగూడ కార్పొరేటర్ వనం సంగీత శ్రీనివాస్ యాదవ్.. ఈ కార్యక్రంలో ఎల్లారెడ్డి ప్రెసిడెంట్ జాఫర్... శ్రీనివాస్ యాదవ్ కంగ్రెస్ నాయకులు ప్రజలు పాల్గున్నారు..

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
బుధవారం, 26 మార్చి 2025

## ఐయూఎంఎల్ ఆధ్వర్యంలో ఈద్ కిట్లు, చీరల పంపిణీ



సికింద్రాబాద్, మార్చ్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): రంజాన్ మాసం ను పురస్కరించుకుని ఈద్ కిట్లను, చీరలను పంపిణీ చేసి సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నామని ఐ యు ఎం ఎల్ నాయకులు చెప్పారు. ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు న్యాయవాది మొహమ్మద్ షకీల్ ఆధ్వర్యంలో, ఐయుఎంఎల్ తెలంగాణ ఆర్గనైజింగ్ సెక్రటరీ మీర్ హమీద్ అలీ ఇంజనీర్ నాయకత్వంలో ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్ నాయకులు ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరంలోనూ హైదరాబాద్ నగరం, అంబర్పేట్ లోని అహ్మద్నగర్ లో ఈద్ కిట్లు, చీరలను పంపిణీ చేయడం ద్వారా తమ సంప్రదాయాన్ని అంకితభావం, నిబద్ధతతో నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి ఎంతగానో కృషి చేసి అద్భుతమైన విజయాన్ని సాధించి నందుకు గాను ముస్లిం యూత్ లీగ్ నాయకులు వైస్ ప్రెసిడెంట్ ఖదీర్ అహ్మద్, సెక్రటరీ లు షైబాజ్ ఖాన్, మోయిజ్ అహ్మద్ లకు ఐయూఎంఎల్ తరఫున కృతజ్ఞతలు తెలిపారు. సమన్వయ ప్రయత్నాలు అందజేశారు. ఈధార్మిక కార్యక్రమాన్ని సజావుగా అమలు చేయడానికి ఈద్ లీగ్ ఏటా నిలబెట్టే ఐక్యత, కరుణ మరియు సేవ ల యొక్క స్ఫూర్తిని ప్రతిబింబిస్తుందనీ ముస్లింయూత్ లీగ్ నాయకులు అన్నారు.



## బంజారాలకు మంత్రి పదవిలో చోటు కల్పించాల్సిందే....

### బంజారాలను కాంగ్రెస్ పార్టీ దూరం చేసుకోవద్దు...

### గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్....

సికింద్రాబాద్, మార్చ్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి): గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి వన్ సైడేడ్ గా నిలబడిన కమ్యూనిటీ ఏదైనా ఉంది అంటే అది బంజారా కమ్యూనిటీ నే నని గిరిజన శక్తి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ వెంకటేష్ చౌహన్ అన్నారు. అలాంటి బంజారాలకు మంత్రి పదవులలో చోటు కల్పించాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం లోయర్ ట్యాంక్ బండ్ లో బంజారాలకు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ గిరిజన సంఘాల ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సమావేశానికి వెంకటేష్ చౌహన్ హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావడంలో కీలక పాత్ర బంజారాలదేనని, బంజారా కమ్యూనిటీకి కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యానికి ఎంతో చారిత్రాత్మక మైనటువంటి అవినాభావ సంబంధం ఉందన్నారు. బంజారా కమ్యూనిటీ కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచినా ఎమ్మెల్యల్లో సీనియార్టీ ఉన్న వారికి మంత్రివర్గంలో అవకాశం కల్పించాలని కోరారు. అలానే బంజారాల కు మంత్రి పదవి ఇవ్వాలని కోరుతూ బుధవారం (నేడు) సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో గిరిజన సంఘాల సమావేశం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశానికి గిరిజన కుల సంఘాలు కమ్యూనిటీ పెద్దలు ఉద్యోగ విద్యార్థి ప్రజా సంఘాలు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు. ఈ సమావేశంలో గిరిజన శక్తి గిరిజన సంఘాల నాయకులు నేనావత్ చిరంజీవి నాయక్, ధరావత్ వెంకటేష్ నాయక్, మోతిలాల్ నాయక్, రవి నాయక్, మధు నాయక్, శ్రీమాన్ నాయక్, నగేష్ నాయక్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



## ఇఫ్తార్ విందులో పాల్గొన్న కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్

కంటోన్మెంట్, మార్చి 25 (వాయిస్ టుడే ప్రతినిధి): రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని ఓల్డ్ బోయిన్ పల్లి ముస్లిం బస్తి లో కూకట్ పల్లి నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఇజాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి ఓల్డ్ బోయిన్ పల్లి డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సయ్యద్ ఇజాజ్ మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకుని ముస్లింలు నెల రోజులపాటు ఉపవాసాలు పాటించడం గొప్ప విషయం అని మతసామరస్యానికి ప్రతీకగా పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు ఉపవాసాలు చేస్తారని, హిందువులు, ముస్లింలు మతా బేధాలు లేకుండా పవిత్రంగా భావించే రంజాన్ నెలరోజులు, ముస్లింలు 14 గంటలు కఠిక ఉపవాసం దీక్షలో ఉంటున్న పవిత్రమైన నెల అని సయ్యద్ ఇజాజ్ అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్రె జంగయ్య, రాజు యాదవ్, చందు యాదవ్, బుర్రి యాదగిరి, మట్టి శ్రీను, పోచయ్య, బాలరాజు, మైనారిటీ నాయకులు ఇలియాజ్ బెగ్, నదీమ్ పటేల్, ముస్లిం మత పెద్దలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## చలి వేంద్రని ప్రారంభించిన కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్ మార్చ్ 25(వైయస్ టుడే): కుత్బుల్లా పూర్ నియోజకవర్గం దుందిగల్ మున్సిపాలిటీ బహదూర్ పల్లి సీనియర్ కాంగ్రెస్ నాయకులు కృష్ణమూర్తి ఏర్పటు చేసిన చలి వేంద్రని ప్రారంభించిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్ రంగయ్య కోలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలి....

### 6 నెలల బకాయి వేతనాల నిధులు విడుదల చేయాలి....

### కనీస వేతనం నిర్ణయించి గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాల చెల్లిచాలి....

### తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్.......



సికింద్రాబాద్, మార్చి 25 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్ర వ్యాప్తంగా గల గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న పంచాయతీ కార్మికుల మెడకు ఉరి తాళ్ళుగా మారిన మల్టీ పర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలని, 60 వేల మంది పంచాయతీ కార్మికులకు గత 5-6 నెలలుగా రాష్ట్ర ప్రభుత్వం వేతనాలు చెల్లించడం లేదని తక్షణమే బకాయి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామ పంచాయితీ ఎంప్లాయిస్ & వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం రోజు ఛలో హైదరాబాద్ కార్యక్రమం చేపట్టి ఇందిరా పార్క్ వద్ద గల ధర్నా చౌక్ లో నిరసన చేపట్టారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్, జి పాండు, సిహెచ్ వెంకటయ్య లు హాజరై మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ కార్మికులకు వేతనాలు పెంచి ప్రభ్వు ఉద్యోగుల వలె గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని కోరారు. అనేక పోరాటాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ కార్మికుల బకాయి వేతనాల చెల్లింపుకై 149 కోట్ల రూపాయలను కేటాయించిందని, ప్రభుత్వం బకాయి వేతనాలకు నిధులు కుడి చేతితో ఇచ్చి ఎడమ చేతితో నోటి కాడి ముద్దను లాక్కు న్నట్లుగా ట్రెజరీ లో వేసిన చెక్కులకు ఆర్థిక శాఖ డబ్బును కేటాయించకుండా వేతనాల కోసం కేటాయించిన నిధులను ఖర్చు చేసిందన్నారు. దీంతో ట్రెజరీలలో నిధులు లేక చెక్కులు నిలిపి వేయడంతో తొమ్మిది నెలలుగా వేతనాలు రాక కుటుంబాల పోషణ భారమై అప్పులపాలై పస్తులుంటూ పంచాయతీ కార్మికులు పనులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీవో నెంబర్ 51 మల్టీ పర్పస్ విధానం వల్ల కార్మికుల్లో పని ఒత్తిడి పెరుగి అనేకమంది కార్మికులు మరణించారని ప్రభుత్వం ఇకనైన పాత కేటగిరీలను కొనసాగిస్తూ జీఓ నెం.51ని సవరించి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. పంచాయితీ సిబ్బందిని 2వ పిఆర్సి పరిధిలోకి తీసుకురావాలని,కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయక కార్యదర్శులుగా నియమించాలని, అర్హులైన సిబ్బందికి ప్రమోషన్ న్లు కల్పించాలని, వీటితోపాటుగా పంచాయతీ సిబ్బందికి ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్ రూ.5 లక్షలు, ఇన్సూరెన్స్, ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలి. పంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలన్నారు. ఆన్లైన్లో నమోదు కాని కార్మికుల పేర్లను నమోదు చేయాలాన్నారు. అనారోగ్యానికి గురై చనిపోయిన కార్మికుల స్థానంలో వారి కుటుంబ సభ్యులకు ఉద్యోగం ఇవ్వాలని, మరణించిన కార్మికుని దహన సంస్కారాలకు కొంత డబ్బు ను కేటాయించాలన్నారు.

గత ప్రభుత్వ హయాంలో సమస్యలు పరిష్కరించాలని సమ్మె చేస్తే కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతునిచ్చిందని అధికారంలోకి వస్తే సమస్యలు తీరుస్తామని హామీ ఇచ్చిందని గుర్తు చేశారు. రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టి సంవత్సర కాలం పూర్తి అయినప్పటికి పంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలుకు నోచుకోలే దన్నారు. శాసనసభ బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో తక్షణమే ముఖ్యమంత్రి స్పందించి పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళన పోరాటాలతో పాటు నిరవధిక సమ్మెకు సిద్ధం కాబోతున్నామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పి.సుధాకర్,పైళ్ళ గణపతిరెడ్డి, పొట్ట యాదమ్మ, చాగంటి వెంకటయ్య, టి మహేష్, అప్పిరెడ్డి, రామచందర్, వెంకట్ గౌడ్, దశరథ్, శంకర్, మల్లేష్, మాధవి, నర్సమ్మ, నరసయ్య, వెంకటేశ్వర్లు, ఈశ్వర్, తదితరులు పాల్గొన్నారు.



## అమీన్పూర్ కేంద్రంగా నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ భవనాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

అమీన్పూర్ : పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. ఇటీవల అమీన్పూర్ కేంద్రంగా నూతన ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ మంజూరు అయిందని ఆయన తెలిపారు. అమీన్పూర్ మున్సిపాలిటీ తో పాటు తో పాటు రామచంద్రాపురం పరిధిలోని డివిజన్లు, మున్సిపాలిటీలు నూతన పోలీస్ స్టేషన్ పరిధిలోకి వస్తాయని తెలిపారు. ఈ మేరకు పోలీస్ స్టేషన్ ఏర్పాటు కోసం..మంగళవారం ఉదయం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని కిష్టారెడ్డిపేటలో గల పాత గ్రామపంచాయతీ భవనాన్ని వివిధ శాఖల అధికారులు, తాజా మాజీ ప్రజాప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ పరిశీలించారు. శాఖ అవసరాలకు అనుగుణంగా మార్పులు చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 1వ తేదీ నుండి కార్యకలాపాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ ఎంపీపీ దేవానందం, మాజీజడ్పిటిసి సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, ఎక్సైజ్ సిఐ పరమేశ్వర్ గౌడ్, సత్యనారాయణ, ఏఈ ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రజలకు అందించడమే కాంగ్రెస్ లక్ష్యం కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ మార్చ్ 25(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ తన నివాసం వద్ద రోజువారి కార్యాచరణలో భాగంగా నియోజకవర్గం ప్రజలను కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలు ఆహ్వానాలు వినతి పత్రాలను స్వీకరించి సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ.. తన దృష్టికి వచ్చిన నియోజకవర్గ ప్రజల స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ ఫలాలు పేద ప్రజలకు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు సంక్షేమ సంఘాల నాయకులు ప్రజా ప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



**కుత్బుల్లాపూర్ నియోజక వర్గం పరిధిలో గాజులరామారంబంగారు మైసమ్మ తల్లి బోనాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు డివిజన్ మెట్టుకాన్ గూడ రాజీవ్ గాంధీ నగర్ లో బంగారు మైసమ్మ తల్లి బోనాల్లో పాల్గొని అమ్మవారిని దర్శించుకున్న బిజెపి నాయకులు గాజులరామారం కార్పొరేటర్ రావుల శేషగిరి ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాది రెడ్డి పరుష శ్రీనివాస్ యాదవ్ వేణుగోపాల్ రెడ్డి గోపాల్ యాదవ్ మంజునాథ్ గణేష్ సుందరాజు జగన్ మురుగేష్ తదితర నాయకులు పాల్గొన్నారు. – కుత్బుల్లాపూర్ (వాయిస్ టుడే)**

## పండుగలు సోదరభావాన్ని నింపుతాయి: రాజ్ కుమార్ రెడ్డి

### మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు



నారాయణపేట, వాయిస్ టుడే: పండుగలు ప్రజల్లో సోదరభావాన్ని నింపుతాయని భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి అన్నారు. పవిత్ర రంజాన్ మాసంలో నిర్వహించే ఇఫ్తార్ విందులో భాగంగా నారాయణపేట ఈద్గా కమిటీ అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్ అమీరుద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి నారాయణపేటలోని వారి నివాసంలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఉపవాసం ఉన్న ముస్లిం సోదరులకు రాజ్ కుమార్ రెడ్డి పండ్లను తినిపించారు. అనంతరం రాజ్ కుమార్ రెడ్డి మాట్లాడారు. పండుగలను అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఇటీవల గౌరవ డాక్టరేట్ అందుకున్న రాజ్ కుమార్ రెడ్డిని ముస్లిం సోదరులు పూలమాలలు, శాలువలతో ఘనంగా సన్మానించారు. అదే విధంగా ముస్లింలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను రాజ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. వారి సమస్యలను తెలుసుకున్న ఆయన ఆయా సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీనిచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ అబ్దుల్ సలీం, జాకీర్ హజారి, దస్తగీర్ చాంద్, మొయినుద్దీన్, మొహమ్మద్ తఖీ మొజిన్, గౌస్, ఆరీఫ్, మొహ్మద్ ఇస్మాయిల్ హజారి, ఈజాజ్ మడ్కీ, మొజిన్, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, హన్మంత్, శ్రీనివాస్ రెడ్డి, వై.సంతోష్, గోపాల్, శివరాజ్, నర్సింహులు, చామకూర నగేష్, ఎం.సంతోష్, నందుకుమార్, అధిక సంఖ్యలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.




## ఇస్నాపూర్‌లో మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

### చీర, గాజులు, బొట్టు – మహిళల ఆత్మగౌరవానికి ప్రతీక: కాట సుధా

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చేరు : పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ గ్రామంలో మాజీ సర్పంచ్ గడ్డం బాలమణి శ్రీశైలం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు కాట సుధా ముఖ్య అతిథిగా హాజరై, కేక్ కట్ చేసి మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా కాట సుధా మాట్లాడుతూ.. మహిళల సాధికారితకు విద్య, ఆత్మవిశ్వాసం ఎంతో ముఖ్యమని, ప్రతి మహిళ స్వయం సమృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. సంచారిణి అయిన సునీతా విలియమ్స్ ప్రపంచంలో మహిళల కీర్తిని చాటిన మహానుభావురాలని, తను అందించిన ప్రేరణతో మహిళలు తమ లక్ష్యాలను సాధించడానికి నడుం కట్టాలని అన్నారు. సంప్రదాయ పరంగా చీర, గాజులు, బొట్టు మహిళల గొప్పతనానికి ప్రతీకలని, ఇవి ఆత్మగౌరవాన్ని పెంచే అంశాలని వివరించారు.

# గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థుల విద్యా అధ్యయన పర్యటన

## ఆగ్రా, జైపూర్, జైసల్మేర్, జోధ్ పూర్, ఢిల్లీలను సందర్శించి, మనదేశ నిర్మాణ వారసత్వ పరిశీలన



గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ మూడవ ఏడాది విద్యార్థులు రెండు వారాల పాటు ఉత్తర భారతదేశంలో విద్యా అధ్యయన పర్యటనను చేశారు హైదరాబాద్, విశాఖపట్నం ప్రాంగణాల ఆర్కిటెక్చర్ విద్యార్థులు తమ అధ్యాపకులతో కలిసి ఆగ్రా, జైపూర్, జైసల్మేర్, జోధ్ పూర్, ఢిల్లీ వంటి చారిత్రాత్మక నగరాలను పర్యటించి, భారతదేశ గొప్ప నిర్మాణ వారసత్వాన్ని లోతుగా పరిశీలించారు. ఈ విషయాన్ని ఆర్కిటెక్చర్ స్కూల్ డైరెక్టర్ బందన్ కుమార్ మిశ్రా మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు.

జాగ్రత్తగా రూపొందించిన ఈ పర్యటన విద్యార్థులకు మొఘల్ వైభవం నుంచి రాజపుత్ క్లిష్టత, సమకాలీన ఆవిష్కరణల వరకు విభిన్న శ్రేణి నిర్మాణ శైలులను అధ్యయనం చేయడానికి ఒక ప్రత్యేకమైన అవకాశాన్ని అందించింది. ఈ పర్యటనలో ముఖ్యమైన అంశం, జైపూర్ లోని అయోజన్ స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో విద్యా మార్పిడి. అక్కడి విద్యార్థులతో ఆలోచనలను రేకెత్తించే చర్చలు, సహకార అభ్యాసంలో పాల్గొని, అంతర్-సంస్థాగత జ్ఞాన భాగస్వామ్యాన్ని పెంపొందించుకున్నారు. ఆ తరువాత, జైసల్మేర్ లోని రాజకుమారి రత్నవతి బాలికల పాఠశాల సందర్శన అద్భుతమైన అనుభవాలలో ఒకటి. ఇది స్థిరమైన నిర్మాణ శైలికి స్ఫూర్తిదాయకమైన ఉదాహరణ. స్థానిక బాలికలను విద్య ద్వారా శక్తివంతం చేయడానికి రూపొందించబడిన ఈ సంస్థ, పర్యావరణ స్పృహతో కూడిన డిజైన్ యొక్క పరివర్తన ప్రభావాన్ని చూపడమే గాక, సామాజిక మార్పును నడిపించడంలో వాస్తు శిల్పం పాత్రను విశదీకరిస్తోంది. తరగతి గది అభ్యాసానికి మించి, ఈ అధ్యయన పర్యటన విద్యార్థులకు సాంప్రదాయ, ఆధునిక నిర్మాణ పద్ధతులపై సమగ్ర దృక్పథాన్ని అందించింది. సమకాలీన అనువర్తనాలతో చారిత్మక అంతర్దృష్టులను అనుసంధా నించడం ద్వారా, ఈ ప్రయాణం వారి విద్యా కార్యకలాపాలను సుసంపన్నం చేసింది. సంస్కృతి, సమాజాలపై వాస్తుశిల్పం యొక్క లోతైన ప్రభావం పట్ల వారిలో ఆలోచనలను రేకెత్తించింది. ఈ స్వీయ పరిశీలానుభవం గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ యొక్క ఆచరణాత్మక అభ్యాసం, విశ్వశ్రేణి అవగాహనలపై దాని నిబద్ధతను చాటి చెబుతోంది. జ్ఞాన దృష్టితో భవిష్యత్తును రూపొందించే, ముందు చూపుతో యోచించే వాస్తుశిల్పులుగా మారడానికి విద్యార్థులను సిద్ధం చేస్తోంది.



## ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే అధికారులకు చర్యలు తప్పవు

### - యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):- ఆత్మకూరు ( యం ) తాహశీల్దార్ కార్యాలయం ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.తాహశీల్దార్ సిబ్బంది తో సమీక్ష నిర్వహించారు. ధరణిలో తప్పుడు రిపోర్ట్ పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కార్యాలయంలో సిబ్బంది వివరాలు అడిగి తెలుసుకున్నారు.ధరణి పై సమావేశం నిర్వహించారు. సమయపాలన పాటించని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.తాసిల్దార్ కార్యాలయంలో పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. రిజిస్టేషన్ కి వచ్చిన రైతులతో మాట్లాడి సమస్యను అడిగి తెలుసుకున్నారు.మండల సర్వేయర్ వద్ద సర్వే కోసం ఉన్న అప్లికేషన్ లను త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. కోర్ట్ రిజిస్టర్ని పరిశీలించారు.కుల ధ్రువీకరణ ఇతర సేవలను వెంటనే పరిష్కరించాలి.కళ్యాణ లక్ష్మి, షాదిముబారక్ వంటి సేవలను వెంటనే పరిష్కరించాలి.మీసేవ దరఖాస్తులు వెంట వెంటనే పరిష్కరించాలి.రేషన్ కార్డు ల కోసం దరఖాస్తు చేసుకున్న వారు 557 రేషన్ కార్డులు ఉండగా 1450 యూనిట్స్ ఉండగా త్వరగా ఎంక్వయిరీ చేయాలని ఆదేశించారు.మండల పంచాయతీ అధికారి తో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం నాణ్యత తర్వాత పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఇందిరమ్మ ఇండ్లలో నాణ్యత లోపిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.



## మోత్కూరు ప్రైమరీ హెల్త్ సెంటర్ ని ఆకస్మిక తనిఖీ చేసిన యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు

భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):- డాక్టర్స్ సమయ పాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు.సమయ పాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఓపి ని తనికీ చేశారు.ఆసుపత్రి కి వచ్చిన వారిని ప్రవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హాస్పిటల్ లో మార్పు కనిపిస్తుంది ఇంక మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించారు. గర్భిణి స్త్రీ ని డెలివరీ కి గవర్నమెంట్ హాస్పిటల్ కి రావాలని వైద్యులకు సూచించారు.

## వన్ నేషన్ వన్ ఎలక్షన్ ..!

### బిజెపి నాయకురాలు సోమారపు లావణ్య...




పెద్దపల్లి జిల్లా: మార్చి .25 (వాయిస్ టుడే) గోదావరిఖని: పెద్దపల్లి జిల్లా కన్వీనర్ సోమారపు లావణ్య ఆధ్వర్యంలో గోదావరిఖనిలో గౌట్ డిగ్రీ,పీజీ కళాశాలలో. విద్యార్థులతో అవేర్నెస్ ప్రోగ్రామ్ నిరహించడం జరిగింది .. బిజెపి నాయకురాలు సోమారపు లావణ్య మాట్లాడుతూ... ప్రజలు, మరియు విద్యార్థులు రాజీకీయ, పరంగా, దేశం లో జరుగుతున్న మార్పుల పట్ల, ప్రభుత్వాలు నడుపుతున్న విధివిధానాల పట్ల అవగాహన మరియు చైతన్యంగా ఉండాలని, దేశ భవిష్యత్తు యువత పైన ఆధారపడి ఉందని, వన్ నేషన్ వన్ ఎలక్షన్ ప్రజల శ్రయసుకోసం అని ప్రజల మద్దతు వుండాలని కోరారు. ఈ యొక్క కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జైకిషన్ ఓజ్వల్ ,స్టేట్ కౌన్సిల్ మెంబెర్ సుల్వలక్ష్మినారాయణ,పద్మ, మండల్ కన్వీనర్ మంజుల గుండ్ల,మహిళా కనీవినర్స్ స్వరూప ,కోమల స్వామి తదితరులు పాల్గొన్ని మాట్లాడడం జరిగింది.



## ఛలో ఢిల్లీ కార్యక్రమానికి నిరుద్యోగుల పక్షాన యువజన కాంగ్రెస్ ఐక్యతను చాటుతూ కదం తొక్కిన జమ్మికుంట యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్

జమ్మికుంట మార్చ్ 25 (వాయిస్ టుడే): ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు చేపట్టిన "సంసద్ ఘోరావ్ పార్లమెంట్ ముట్టడి" కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల నాయకులు పాల్గొన్నారు. మంగళవారం రోజున ఢిల్లీ జంతర్ మంతర్ లో మార్చ్ ద్వారా కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, నిరుద్యోగుల పక్షాన ఉద్యోగం ఇవ్వండి కానీ సంకెళ్ళు కాదు అంటూ నినాదాలు ఇచ్చి పార్లమెంటు ను ముట్టడి చేశారు. దేశవ్యాప్తంగా బిజెపి ప్రభుత్వం నియంతృత్వం పరిపాలనకు వ్యతిరేకంగా, అన్ని రాష్ట్రాల నుండి యూత్ కాంగ్రెస్ నాయకులు వేలాదిగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా నిరుద్యోగులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మత్తుకు బానిసలుగా మార్చి నిరుద్యోగ జీవితాలతో ఆటలాడుద్దొని హెచ్చరించారు.

బీజేపీ నియంతృత్వ పోకడలకి నిరసనగా జాతీయ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉదయ్ భాను చిబ్ మరియు ఇంచార్జి కృష్ణా అల్లవారు ఆదేశాల మేరకి తెలంగాణ యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి మరియు యూత్ కాంగ్రెస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ సురభి త్రివేది ఆధ్వర్యంలో ఢిల్లీలో జరగిన "సంసద్ ఘోరావ్" పార్లమెంట్ ను ముట్టడి చేసి యువజన కాంగ్రెస్ ఐక్యతను చాటారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జమ్మికుంట మండల అధ్యక్షులు బుడిగె శ్రీకాంత్ వెంట ప్రధాన కార్యదర్శి బిజిగిరి శ్రీకాంత్, కార్యదర్శి యేబుషి అజయ్, కార్తీక్ తదితరులు ఉన్నారు.



## జమ్మికుంట పశువుల వార అంగడి వేలంపాట గురువారానికి వాయిదా

జమ్మికుంట మార్చ్ 25 (వాయిస్ టుడే): 25-03-2025 మంగళవారం రోజున కమిషనర్ ఎండి ఆయాజ్ అధ్యక్షతన పశువుల వారం అంగడి మరియు తై-బజార్ ఫీజులు వసూలు చేసుకొనుటకు బహిరంగ వేలమును నిర్వహించబడింది. ఇట్టి వేలములో 9 మంది మాత్రమే హజరు అయినారు. కావునా సరిఅయిన కోరము పాజరు కాకపోడంతో తిరిగి తేది: 27-03-2025 గురువారం రోజున మధ్యాహ్నం 03.00ని?లకు వేలము నిర్వహించబడును. కావున ఆసక్తి కలిగిన వారు, వేలములో పాల్గొనదలచిన వారు కమిషనర్, పురపాలక సంఘం-జమ్మికుంట పేరున ఏదైనా జాతీయ బ్యాంకు నుండి రూ? 2,00,000/-ల డిపాజిట్ డి.డి. రూపకముగా తేది: 26-03-2025 రోజున సా? 4.00 గం?ల లోగా కార్యాలయములోని పౌర సేవా కేంద్రములో సమర్పించగలరు. అదే విధముగా రూ?20,00,000/-ల సాల్వేన్సి సర్టిఫికేట్ మరియు నో-డ్యూ సర్టిఫికేట్లు డి.డి.తో పాటుగా జతపర్చగలరని జమ్మికుంట మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ అయాజ్ తెలియజేశారు.



## కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత కల్పించేందుకు కృషి

### కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

కూకట్‌పల్లి, మార్చ్ 25(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని జల వాయు విహార్ కాలనీ లో సుమారు రూ.48.లక్షల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ విభాగం మరియు కాలనీ వాసులతో కలసి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు పరిశీలించారు. ఈ సందర్భంగా నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ పలు కాలనీలలో ప్రజల నుండి వచ్చిన వినతి మేరకు మరియు మా దృష్టికి వచ్చిన సమస్యలను పరిగణలోకి తీసుకుని ప్రత్యేక చొరవ తో డివిజన్ లో అత్యవసరం ఉన్న చోట, నిత్యం సమస్యలతో ఉన్న ప్రాంతలలో ప్రథమ ప్రాధాన్యత గా పనులు పూర్తి చేస్తామని నార్నె శ్రీనివాసరావు తెలిపారు. ఏ చిన్న సమస్య వచ్చినా, నా దృష్టికి వచ్చినా తప్పకుండా పరిష్కరిస్తామని, కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తూ కాలనీలను అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళుతు సమస్య రహిత ఆదర్శవంతమైన కాలనీ లుగా తీర్చిదిద్దడమే నా ప్రథమ లక్ష్యమని నార్నె శ్రీనివాసరావు పేర్కొన్నారు. అలానే అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకూడదని , ప్రజలకు స్వచ్ఛమైన, చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని నార్నె శ్రీనివాసరావు తెలిపారు. పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని, మెరుగైన ప్రజా జీవనానికి అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు తనవంతు కృషి చేస్తానని, అదే విధంగా హైదర్ నగర్ డివిజన్ ను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన, అగ్రగామి డివిజన్గా తీర్చిదితామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ విగ్రహానికి నూతనంగా ఏర్పాటు చేసిన షెడ్డు కు శంకుస్థాపన

### కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

కూకట్‌పల్లి, మార్చ్ 25(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజక వర్గంలోని దయార్ గూడ లోని బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి సింగూర్ పాండు ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న షెడ్ కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకట స్వామి, కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ తో కలసి కూకట్ పల్లి నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొట్టుముక్కల వెంకటేశ్వర రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షెడ్ ఏర్పాటుకు తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని వారికి తెలిపారు. ఈ కార్యక్రమంలో దయార్ గూడ అంబేద్కర్ సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## దావతే ఇఫ్తార్..

జూబ్లీహిల్స్ 25 మార్చ్ (వాయిస్ టుడే ): రంజాన్ మాసం నడుస్తున్న నేపథ్యంలో రహేమత్ నగర్ డివిజన్ కార్మిక నగర్‌లోని విలేఖరి minhaj హుస్సేన్ తమ నివాసంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో పాల్గొన్న రహేమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి.. మరియు కాంగ్రెస్ నాయకులు వివిధ పార్టీల నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు మరియు విలేకరులు పాల్గొన్నారు.

# గంజాయిపై ప్రత్యేక నిఘా..!

## పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా...



పెద్దపల్లి జిల్లా: మార్చి .25 (వాయిస్ టుడే) గోదావరిఖని: మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఈరోజు కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. సిపి మాట్లాడుతూ ... ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలని మంచిగా పని చేసినప్పుడు తప్పుక గుర్తింపు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి, %ఎ, ర్% కేసులలో న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరపాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారం పై అవగాహనా ఉండాలి. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థ ను ఏర్పాటు చేసుకొని సమాచార వ్యవస్థ ను పటిష్టం చేయాలనీ, సిసి కెమెరాలు జరిగే విషయాలను గుర్తించడం జరుగుతుంది అని అదే ప్రజలతో మంచి సత్ససంబంధాలను కొనసాగిస్తే బయట చర్చ జరిగే ప్రతి ముందస్తు సమాచారం తెలుస్తుంది అని అన్నారు. దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవాలని సూచించారు

ప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు కేటాయించాలి, రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని, ఏదైనా సంఘటన జరిగినప్పుడు, బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్ళాలి. అప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం లభిస్తుంది అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి. కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలి. పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రవాణా చేసే వారిని గుర్తించాలి కేసులు నమోదు చేయాలి, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్., పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏ సి పి ఎం రమేష్, పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్, సీఐ లు, వివిధ వింగ్స్ ఇన్స్పెక్టర్ లు, ఎస్ఐ లు పాల్గొన్నారు.



## ఆశా వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలి

హుజురాబాద్ మార్చ్ 25 (వాయిస్ టుడే): ఆశ వర్కర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని యూనియన్ మండల అధ్యక్షురాలు తాడూరి లత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్ల యూనియన్ హైదరాబాదులో శాంతియుత ధర్నాకు పిలుపునివ్వగా ఆశ వర్కర్లను సోమవారం అక్రమ అరెస్టు చేశారు. నిరసనగా మంగళవారం కరీంనగర్ జిల్లా హుజరాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. సిఐటియూ ఆధ్వర్యంలో ఆశ వర్కర్లు మానవహారంగా ఏర్పడి, ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా యూనియన్ అధ్యక్షురాలు తాడూరి లత మాట్లాడుతూ.. ఆశ వర్కర్ల శాంతియుతంగా ధర్నా చేస్తుంటే అక్రమ అరెస్టులతో అడ్డుకున్నారని ఆరోపించారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నెరవేర్చాలని కోరారు. కనీస వేతనం 18 వేల రూపాయలను చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, ఏఎన్ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశ వర్కర్లకు ఉద్యోగం కల్పించాలని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి హెల్త్ కార్డులు అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు కొప్పుల శంకర్, ఆశ వర్కర్ల సంఘం ఉపాధ్యక్షురాలు కాళేశ్వరపు పుష్పలత, జంగా రమాదేవి, ఎడుముల సుజాత, విజయలక్ష్మి, మదీన, ఉమ, సునీత, అరుణ, తునికి విమల, కవిత, కొక్కుల సునీత, స్వరూప, శారదా తదితరులు పాల్గొన్నారు.



## బీసీ కమిషన్ చైర్మన్‌ను కలిసిన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

వేములవాడ, మార్చి 25 (వాయిస్ టుడే): రాష్ట్ర బీసీ కమిషన్ బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్, సభ్యులు రాపోలు జయప్రకాష్, తిరుమలగిరి సురేందర్ జిల్లా పర్యటనకు రాగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం కమిషన్ చైర్మన్, సభ్యులు సిరిసిల్ల, వేములవాడలో పర్యటించనున్న సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ గెస్ట్ హౌస్ కు చేరుకోగా,

రాష్ట్ర బీసీ కమిషన్ బీసీ కమిషన్ చైర్మన్ జీ నిరంజన్ కు కలెక్టర్ పుష్పగుచ్ఛం అందజేశారు. వేములవాడ ఆర్డీఓ రాజేశ్వర్, ఆలయ ఈవో వినోద్ రెడ్డి జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజ మనోహర్ రావు తదితరులు ఉన్నారు.




## భగత్ సింగ్ వారసత్వాన్ని స్వీకరించాలి కోలా లక్ష్మీనారాయణ

ఖమ్మం, మార్చ్ 25 ( వాయిస్ టుడే) : భగత్ సింగ్ 94వ వర్ధంతి వారోత్సవాలలో భాగంగా ఖమ్మం జిల్లా కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామంలో భగత్ సింగ్ వర్ధంతి జరిపి నివాళులర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ పాల్గొని మాట్లాడారు. దేశంలో విద్యార్థులు, యువకులు భగత్ సింగ్ వారసత్వాన్ని స్వీకరించాలని పిలుపునిచ్చారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా విద్యార్థి, యువజన తిరుగుబాట్లు రావాలన్నారు. అమెరికన్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, ట్రంప్ దురహంకారానికి వ్యతిరేకంగా నిరుద్యోగ యువతీ యువకులు పోరాడాలన్నారు. దేశంలో, రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలకై ఉద్యమాలు చేయాల్సిన పరిస్థితి నేడు ఏర్పడిందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల నాడు చేసిన వాగ్దానాలను అమలు చేయాలన్నారు. విద్యార్థులు, యువకులు దేశభక్తితో పోరాడి మరో నూతన భారతాన్ని ఆవిష్కరించాలన్నారు. దోపిడీ రాపిడి లేని సమాజాన్ని నిర్మించడం కోసం భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ లాంటి వీరుల పోరాట స్ఫూర్తితో త్యాగాలకు సిద్ధం కావాలన్నారు. పెట్టుబడుదారులు, బహుళ జాతి కంపెనీల చేతిలో దేశ వనరులు కొల్లగొట్టబడుతుంటే కాపాడుకోవాల్సిన బాధ్యత యువతీ, యువకులపై ఉందన్నారు. ఒకపక్క నిరుద్యోగం మరోపక్క ప్రైవేటు కంపెనీలు, కార్పొరేట్ వ్యవస్థ దేశాన్ని పట్టిపీడిస్తున్నాయన్నారు. విద్యా వైద్యం మనిషి జీవితంలో ఖరీదైపోయాయన్నారు. పాలకుల విధానాలతో దేశ వ్యవస్థ నిర్వీర్యమైపోతుందన్నారు. దేశాన్ని అప్పుల కుప్పలాగా మార్చి విదేశీ కంపెనీలకు తాకట్టు పెడుతున్నారన్నారు. ఇప్పటికైనా విద్యార్థులు, యువతీ, యువకులు చైతన్యంతో పోరాడి నవభారత నిర్మాణం చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల యువజన సంఘం(పివైఎల్) కామేపల్లి మండల కార్యదర్శి కోలా దర్గయ్య నాయకులు నాగులు మీరా, కోటేష్ శ్రీను, కాంతం, సీతారాములు, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫలించిన ఎంపీ వద్దిరాజు కృషి.. తెరుచుకున్న ఖమ్మం మధ్య గేటు



ఖమ్మం, మార్చి, 25( వాయిస్ టుడే ): దీర్ఘకాలంగా మూత పడ్డ ఖమ్మం రైల్వే మధ్య గేటు రాజ్యసభ ఎంపీ వద్దిరాజు రవిచంద్ర చొరవతో ఎట్టకేలకు తెరుచుకుంది. మంగళవారం నుంచి పూర్తి స్థాయిలో రాకపోకలను పునరుద్ధరించడంతో గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారులు హర్షం వ్యక్తం చేశారు. ఖమ్మం రైల్వే స్టేషన్‌లో మూడో ప్లాట్ ఫాం విస్తరణ పనులు జరుగుతున్న దృష్ట్యా మధ్య గేటును అధికారులు మూసివేశారు. దాదాపు 4 నెలల పాటు ఈ గేటు మూతపడటంతో.. గాంధీ చౌక్, కమాన్ బజార్ మధ్య వ్యాపార లావాదేవీలు మందగించాయి. ఈ రెండు ప్రాంతాల మధ్య సరుకు రవాణా కు సైతం స్థబ్దత ఏర్పడింది. గేటు మూసివేతతో తాము పడుతున్న ఇబ్బందులను ఇరు ప్రాంతాల వ్యాపారులు ఎంపీ రవిచంద్ర దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆయన పార్లమెంట్ సమావేశాల్లో ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించడమే కాకుండా.. రైల్వే మంత్రి అశ్వినీ వైష్ణవ్ దృష్టికి కూడా తీసుకెళ్లారు. మధ్య గేటు వద్ద బ్రిడ్జి నిర్మించాల్సిన ఆవశ్యకతపై ఆయనతో చర్చించారు. ఈ సందర్భంగా వినతి పత్రం కూడా అందజేశారు. వద్దిరాజు వినతికి స్పందించిన రైల్వే మంత్రి మధ్య గేటు ప్రాంతంలో అండర్ పాస్ మంజూరు కు సాధ్యాసాధ్యలను పరిశీలించాలని ఉన్నతాధికారులకు అక్కడినుంచి ఆదేశాలు ఇచ్చారు. అప్పటి వరకు మూసి ఉన్న గేటు తెరిపించు, రాకపోకలు పునరుద్దరించాలని ఎంపీ రవిచంద్ర చేసిన విజ్ఞప్తి కి స్పందించి అధికారులు పనులు వేగవంతం చేశారు. ఎట్టకేలకు మధ్య గేటును సోమవారం రాత్రి ప్రయోగాత్మకంగా తెరిచి, మంగళవారం నుంచి పూర్తిగా రాకపోకలు పునరుద్దరించారు. తమ సమస్య పట్ల స్పందించి రైల్వే మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేసిన ఎంపీ రవిచంద్ర కు గాంధీ చౌక్, కమాన్ బజార్ వ్యాపారులు కృతజ్ఞతలు తెలిపారు.






## సామాన్యుడి భావోద్వేగ అక్షర రూపమే శుక్లా కవిత్వం

ఖమ్మం, మార్చి 25 ( వాయిస్ టుడే): సామాన్యుడి భావోద్వేగాల అక్షర రూపమే జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత వినోద్ కుమార్ శుక్లా కవిత్వమని కేంద్రం సాహిత్య అకాడమీ, తెలుగు విభాగ జనరల్ కౌన్సిల్ సభ్యులు కవి, విమర్శకులు ప్రసేన్ అన్నారు.మంగళవారంనాడు ఎస్ ఆర్ బి జి.ఎన్.ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మొహ్మద్ జాకిరుల్లా అధ్యక్షతన లిటరరీ కమిటీ -హిందీవోభాగం-బుక్ రీడర్స్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన జ్ఞానపీఠం-2025 పేరిట ఈ సంవత్సర జ్ఞానపీఠ్ అవార్డు గ్రహీత ప్రముఖ హిందీ కవి, కథా, నవలా రచయిత వినోద్ కుమార్ శుక్లా రచనా శైలిని, కవిత్వ విభిన్నతని, విద్యార్థులకు పరిచయం చేశారు.మానవసంబంధాలు, ఆదివాసీలజీవనం, పర్యావరణంతదితర అంశాలపై సరళంగా, సున్నితంగా అక్షరీకరించాని తెలిపారు.విద్యార్థులు జ్ఞాన పీఠ్ అవార్డు గ్రహీతల రచనలను అధ్యయనం చేయాలని సూచించారు.కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డా.బానోత్ రెడ్డి హిందీ విభాగాధిపతి డా.గౌస్ షేక్, లిటరరీ కమిటీ కన్వీనర్ డా.సీతారాం, సభ్యులు కె.రవికుమార్,ఎం.వి.రమణ, తెలుగు విభాగాధిపతి డా.పి.రవికుమార్ , అధ్యాపకులు మధు డా.జె.అనురాధ,కోటమ్మ,డా.కిరణ్ , విద్యార్థులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

- జర్నలిస్టులకు అండగా టీడబ్ల్యూజేఎఫ్
- అక్రిడేషన్లు, హెల్త్ కార్డులు వెంటనే ఇవ్వాలి
- టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు కుడుతాడి బాపురావు
- వేములవాడలో విస్తృతంగా సభ్యత్వ నమోదు




వేములవాడ, మార్చి 25 (వాయిస్ టుడే): జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీడబ్ల్యూజేఎఫ్ జాతీయ కౌన్సిల్ మాజీ సభ్యులు కుడుతాడి బాపురావు డిమాండ్ చేశారు. మంగళవారం వేములవాడ పట్టణ కేంద్రంలో తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన బాపురావు మాట్లాడుతూ... జర్నలిస్టుల పరిస్థితులు దారుణంగా మారాయని, అనేక ఒడిదుడుకుల మధ్య వృత్తిబాధ్యతలు నిర్వహిస్తున్నారని, చాలీచాలని వేతనాలతో బతుకులీడుస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. కొత్త ఆరోగ్య బీమా పథకాన్ని ప్రవేశపెట్టి ఉద్యోగుల మాదిరిగా అమలుచేయాలన్నారు. ప్రయివేటు, కార్పొరేట్ ఆస్పత్రుల్లో అమలయ్యేలా చొరవ తీసుకోవాలన్నారు. కొత్త అక్రిడిటేషన్ కార్డులను అందజేయడంలో మీడియా అకాడమీ విఫలమైందని, ఇప్పటికే మూడు సార్లు వాయిదా వేసిందని, వెంటనే అర్హులైన జర్నలిస్టులందరికీ కొత్త కార్డులివ్వాలని డిమాండ్ చేశారు. రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పేరుక రవి మాట్లాడుతూ... రాష్ట్రంలో జర్నలిస్టులకు అండగా నిలిచే ఏకైక సంఘం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ మాత్రమే అని అన్నారు. జర్నలిస్టుల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు చేస్తున్నదన్నారు. ప్రభుత్వ పదవుల కోసం, అక్రమ సంపాదన కోసం పాకులాడే సంఘాల పట్ల జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని సంఘాలు జర్నలిస్టుల సమస్యలను గాలికొదిలేసి ప్రభుత్వాలకు కొమ్ము కాస్తున్నాయని ధ్వజమెత్తారు. వేములవాడ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్ మాట్లాడుతూ టీడబ్ల్యూజేఎఫ్ ప్రజాస్వామ్యబద్ధంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాడే యూనియన్ అని అన్నారు. జర్నలిస్టులందరూ ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. జిల్లాలో జర్నలిస్టులకు అండగా ఉంటూ సంఘాన్ని మరింత బలోపేతం చేయాలని ఆయన జిల్లా నాయకత్వాన్ని కోరారు. అనంతరం కొత్త సభ్యులకు ఫెడరేషన్ సభ్యత్వాన్ని ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు పెరుక రవి, జాతీయ కౌన్సిల్ సభ్యులు ఎండి యూసుఫ్, వేములవాడ అధ్యక్షుడు కొప్పుల ప్రసాద్, కార్యదర్శి అవదూత శ్రీధర్, కోశాధికారి నరేందర్, మాజీ అధ్యక్షుడు తొగరు కరుణాకర్ జర్నలిస్టులు జువ్వజి ఆంజనేయులు, వైస్ ప్రెసిడెంట్ కవ్వాల సురేందర్, ప్రధాన కార్యదర్శి అవధూత శ్రీధర్, క్యాషియర్ సుంకరి నరేందర్, ఎండి షబీర్, చందు, రఫిక్, వెంకటస్వామి, సిద్ధంశెట్టి వేణు, కోటగిరి శేఖర్, సిర్రం ప్రసాద్, ఎండి షరీఫ్, వెంకట మల్లు, తోట శేఖర్, తదితరులు పాల్గొన్నారు.



## మున్నూరు కాపు ముద్దుబిడ్డ పొట్ట జగన్మోహన్‌రావుకి ఘన సన్మానం

కోదాడ ,మార్చ్ 25 (వాయిస్ టుడే ప్రతినిధి) ప్రముఖ పౌరాణిక రంగస్థలం నటుడు, విశ్రాంత ఉపాధ్యాయులు, విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర కౌన్సిలర్ పొట్ట జగన్మోహన్రావును, 21వ వార్డు రచ్చబండ సభ్యులు ఘనంగా సన్మానించారు. కోదాడలో జరిగిన సాంస్కృతిక పద్య పోటీలలో రాష్ట్రస్థాయిలో ప్రథమ బహుమతి పొంది విజేతగా నిలిచారు. ఈ కార్యక్రమంలో బొడ్డు వీరయ్య, మట్టపల్లి రావు, కస్తూరి రాములు, కేతిరెడ్డి రామిరెడ్డి ,అడ్వకేట్ బెల్లంకొండ గోవర్ధన్, రామినేని సత్యనారాయణ, చామర్తి బ్రహ్మం, గంగిరెడ్డి వెంకట్రెడ్డి, పి డోర్నిస్, నక్క శంకర్, చంద్రం, టి వెంకట్రామిరెడ్డి పాల్గొన్నారు.



## న్యాయవాదులపై జరిగే దాడులు న్యాయవ్యవస్థపై జరిగే దాడులే: బార్ అసోసియేషన్ తొర్రూర్

తొర్రూరు, మార్చి 25 వాయిస్ టుడే : హైదరాబాద్ లో సోమవారం కేసు ఎందుకు వాదిస్తున్నావని ఒక దుండగుడు ఇజ్రాయిల్ అనే న్యాయవాదిని హత్య చేయడం న్యాయవ్యవస్థకే తీవ్రమయిన అపాయమని ఇలాంటి సంఘటనల వల్ల సమాజం ఎటువైపు వెలుతుందో ప్రజలు ఆలోచించుకోవాలని, ఈ పరిణామాలు సామాన్య ప్రజల్లో అభద్రతా భావం పెంచేవిదంగా, న్యాయ వ్యవస్థ పై నమ్మకం సన్నగిల్లేలా ఉంటుందని అందుకు రాష్ట్రంలోనూ, దేశంలోనూ జరిగే ఇటువంటి సంఘటనలే నిదర్శనమని బార్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ ఆర్కే ఘనపురం అన్నారు. ఈ ఘటనను నిరసిస్తూ మంగళవారం తొర్రూర్ బార సోషల్ ఆధ్వర్యంలో తొర్రూర్ కోర్టు ఆవరణలో న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ న్యాయవ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న న్యాయవాదులపై నిత్యం జరుగుతున్న దాడులు అమానవీయమని, భాద్యులైన ముద్దాయిని తక్షణమే కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇలాంటి సంఘటనలను మా న్యాయవాదులు ఉపేక్షించేది లేదని, దేశంలో ఏ వర్గం నుండి ఎక్కడ అన్యాయం జరిగినా ఐక్యతతో న్యాయపోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు వల్లపు మధుసూదన్, ముకుందా రావు, పొడకంటి యాకంబరం, రఘురామ్ రెడ్డి, వల్లపు అయిలోని,బానోత్ లాలు, దరావత్ నగేష్, జెల్ల భాస్కర్, బాషిపంగు వెంకటేశ్వర్లు,యాకేందర్, నర్కుటి గోపాల్,గంపల ప్రవీణ్, జె. వెంకటేశ్వర్లు, సంకినేని సురేష్ తదితరులు పాల్గొని ప్లేకార్డులు ప్రదర్శిస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు.

## కవి బుక్కా సత్యనారాయణకు అరు దైనా నంది పురస్కారం



ఖమ్మం, మార్చి 25 ( వాయిస్ టుడే): ఖమ్మం నగరం కు చెందిన కవి బుక్కా సత్యనారాయణ కు ఉగాది సందర్భంగా హైదరాబాద్ లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అల్ ద బెస్ట్ సాహిత్య సేవాసంస్థ,సర్వేనజన సుఖినో భావంతు సామాజిక సేవా సంస్థ లు సంయుక్త నిర్వహణలో నంది అవార్డు, ఉత్తమ సేవా పురస్కారం మరియు ఉత్తమ దంపతులు అవార్డులతో ప్రముఖ సాహితీ వేత్తలు, సంఘ సేవకులు మరియు ప్రముఖులు చేతుల మీదుగా సత్కరిండము జరిగింది. ఈ అవార్డును అందుకోవడం హర్షించడం జరుగుతుందని వికాస వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షులుగా విశిష్ట సాహితీ సేవలు అందిస్తున్న సత్యనారాయణ ను సాహితీ ప్రముఖులు సాధనాల వేంకట స్వామీ నాయుడు, లెనిన్ శ్రీనివాస్, జయవాసు, రామయ్య, కాంతేశ్వర్ రావు, శైలజ, గాజుల భారతి, వసంత, సునీత, సంధ్య, కృష్ణ మూర్తి, చిన్న హుస్సేన్, రమేష్ బాబు, గోవిందు, శంకర్ రెడ్డి, పుల్లయ్య, గోపిశెట్టి వెంకటేశ్వర్లు తదితరులు అభినందనలు తెలియజేశారు.




## పార్లమెంట్ ముట్టడిలో పాలకుర్తి యూత్ కాంగ్రెస్ నేతలు

తొర్రూరు, మార్చి 25 వాయిస్ టుడే : ఉద్యోగాలు ఇవ్వండి యువకుల చేతులకు సంకెళ్లు కాదని డిమాండ్ చేస్తూ మంగళవారం ఢిల్లీలో ఆల్ ఇండియా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. తెలంగాణ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివచరణ్ రెడ్డి ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని బారికేడ్లను ఎక్కి నియనత బీజేపీ పాలనకు నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బొనాసి క్రాంతి కుమార్, పాలకుర్తి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ధరావత్ రాజేష్ నాయక్, జనగామ జిల్లా ఉపాధ్యక్షుడు కమలాకర్ యాదవ్, పాలకుర్తి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మాదాసు హరీష్, జనగామ జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అభిరామ్ నాయక్, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## ఎయిడ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలి

### కేయూ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి వెంకయ్య



ఖమ్మం బ్యూరో మార్చ్ 25 ( వాయిస్ టుడే ): ప్రస్తుత సమాజంలో ఎయిడ్స్ విస్తృతంగా వ్యాపిస్తుందని దీని పట్ల యువత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని కాకతీయ యూనివర్సిటీ స్పోర్ట్స్ బోర్డ్ కార్యదర్శి వై. వెంకయ్య స్పష్టం చేశారు. మంగళవారం నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాలలో జిల్లా ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో రెడ్ రిబ్బన్ క్లబ్ చేపట్టిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడుతూ ఎయిడ్స్ ప్రధానంగా లైంగిక సంబంధాలతో పాటు సిరంజిల వల్ల కూడా ఇది వ్యాపిస్తుందని దీనిని అరికట్టేందుకు ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు పెద్ద ఎత్తున నిర్వహించాలని ఆయన కోరారు. మందు లేదు నివారణ ఒక్కటే మార్గం ఎయిడ్స్ వ్యాధి సోక కుండా యువత అప్రమత్తంగా ఉండి ప్రజలకు అవగాహన కల్పించి చైతన్యవంతులను చేయాలని అన్నారు. కాకతీయ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ ఈసం నారాయణ మాట్లాడుతూ మందులేని మాయ రోగం ఎయిడ్స్ అని దీనిని నివారించేందుకు యువత ముందుకు రావాలని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్, అధికారులు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటే ఎయిడ్స్ అనేది ఉండదన్నారు. ఈ వ్యాధి సోకిన వారిని ద్వేషించకుండా దగ్గరికి తీసుకొని వారి వారి పట్ల ప్రేమతో వ్యవహరించాలని చెప్పారు. వైరస్ లు రాకుండా ఎప్పటికప్పుడు వ్యాధి నిరోధక టీకాలు వేసుకోవటంతోపాటు ఆహార నియమాలను పాటించినట్లయితే వ్యాధి ప్రబలకుండా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎన్ శ్రీనివాసరావు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వి.రమణారావు, ఎన్ఎస్ఎస్ పిఓ వంశీ ప్రియ, వివిధ కళాశాలల ఎన్ఎస్ఎస్ పిఓలు వాలంటీర్స్ , విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వివిధ కళాశాల నుంచి హాజరైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లకు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు.



## రోడ్డు ప్రమాద బాధితులకు తిరుపతిరెడ్డి చేయూత

తొర్రూరు, మార్చి 25 వాయిస్ టుడే : ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన, తీవ్రంగా గాయపడ్డ బాధితులకు మంగళవారం తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి అండగా నిలిచి వారి కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. మండలంలోని చర్లపాలెం గ్రామానికి చెందిన కూలీలు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదానికి గురై జిల్లా కేంద్రంలోని ఏరియా ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందుతున్న 15 కుటుంబాలు,చర్లపాలెం గ్రామంలో 3 కుటుంబాలకు పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రాజేందర్ రెడ్డిల ఆదేశాల మేరకు పరామర్శించి 18 మంది బాధితులకు ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ఉపాధి కోసం కూలి పనికి వెళుతున్న క్రమంలో ప్రమాదవశత్తు ఆటో బోల్తా పడి ఒకరు మృతి చెంది, పలువురికి తీవ్రంగా గాయాలు కావడం బాధాకరమన్నారు. సంఘటన బాధితులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, కాంగ్రెస్ నాయకులు అనుమాండ్ల నరేందర్ రెడ్డి, మెరుగు మల్లేశం గౌడ్, తూనం శ్రావణ్ కుమార్, ధర్మారపు మహేందర్, శ్రీనివాస్, నాగిరెడ్డి, పెద్ది ప్రవీణ్ గౌడ్, అబ్బాస్, చంటి తదితరులు పాల్గొన్నారు.




## భగత్ సింగ్ పోరాటస్ఫూర్తితో విద్యార్థులు ఉద్యమించాలి

ఖమ్మం, మార్చి 25 ( వాయిస్ టుడే): భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 94 వ వర్ధంతి సభ సందర్భంగా ఫోటోకు పులు వేసి నివాళులర్పి మైదానం లో 200 మంది విద్యార్థులతో ర్యాలీ నిర్వహించడం జరిగిందిలిఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పరాయి పాలనను ఎదిరిస్తూ నవ యవ్వన ప్రాయంలో దేశ స్వాతంత్రం, సమానత్వం కై ఉరి కంభమెక్కిన భగత్ సింగ్ ను విద్యార్థిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోనీ దేశ ప్రజలను,దేశ సకల సంపదను దోచుకొనే దొంగలకు వ్యతిరేకంగా ఆదిపత్య విస సంస్కృతి కి వ్యతిరేకంగా పోరాడాలని వారు అన్నారు... భగత్ సింగ్ భారత దేశ స్వాతంత్రం కోసం ఆయన చేసిన పోరాట స్ఫూర్తి, దేశభక్తి, త్యాగనిరతి మన ముందున్నాయని,భగత్ సింగ్ తో సహా తన ప్రాణ మిత్రులైన రాజుగురు, సుఖదేవులను బ్రిటిష్ ప్రభుత్వం హత్య చేసి నీటికి 94 సంవత్సరాలు పూర్తి అయిన కూడా వారి సాహసము, సైతాంతిక నిర్దేశము, నిత్య నూతనంగా ఇంకా విరజిల్లుతోనే ఉందని అన్నారు. వారి మరణం ద్వారా దేశ ప్రజలను ఎంతో చైతన్యపరిచి ఆదిపత్య సంస్కృతిని పాతరేస్తూ, ప్రత్యామ్నాయ సంస్కృతి కై విద్యార్థి లోకం పోరాడాలని వారు పిలుపునిచ్చారు. నేడు దేశాన్ని పాలిస్తున్న పాలకులు యువతను, యువశక్తిని, మానవ శక్తిని ధ్వంసం చేస్తున్నాయాని, భారతదేశంలో ఆకలి, అసమానతలు, నిరుద్యోగం పెరిగిపోతు, దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగం రోజురోజుకి రెట్టింపు అవుతుంది. ఒకపక్క గంజాయి, డ్రగ్స్, మాదకద్రవ్యాలు, మద్యం, మత్తు పదార్థాలు యువతను సమాజాన్ని కలుషితం చేస్తున్నాయి. ఇలాంటి ప్రమాదకర పరిస్థితులలో మన దేశ భవిష్యత్తును కాపాడుకునే బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని, అందుకోసం కామ్రేడ్ భగత్, సింగ్ రాజ్ గురు, సుఖదేవుల పోరాట స్ఫూర్తితో నేటి యువత చైతన్యమై ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జార్జిరెడ్డి PDSU ఖమ్మం నగర కార్యదర్శి నవీన్,నాయకులు భరత్, గోపి, సౌజన్య, సంపత్, రంజిత్, అజయ్ దివ్య, ఉష,స్వప్న,తదితరులు నాయకత్వం వహించారు.




## పెసర పంటని పరిశీలించి దిగుబడి అంచనా వేసిన జిల్లా రెవిన్యూ డివిజనల్ గణాంక అధికారి ఆర్.గులాబ్ సింగ్

ముదిగొండ మండలం మార్చి 25 వాయిస్ టుడే : 2024-25 సంవత్సరానికి ఆహార మరియు ఆహారేతర పంటల దిగుబడి అంచనా నందు పెసర పంటకోత యాసంగి సీజన్లో ప్రయోగంలో భాగంగా ముదిగొండ మండలంలో మంగళవారం పెసర పంట మీద ఖమ్మం జిల్లా రెవిన్యూ డివిజనల్ గణాంక అధికారి ఆర్.గులాబ్ సింగ్ ఆధ్వర్యంలో ఎంపికైన సీహెచ్. ఉపేందర్ మరియు సీహెచ్ వీరయ్య పొలాల వద్ద నాలుగువైపులా 5ఐ5 మీటర్ల కొలతలతో క్షేత్రస్థాయిలో జరిగిన పంటకోత ప్రయోగం నందు ప్రయోగం-1 నందు %ఎస్త్ర%.1.836 గ్రాములు మరియు ప్రయోగం -2 నందు కేజీ. 2.080 గ్రాములు దిగుబడి వచ్చిందని,ఈ దిగుబడి వివరాలను పంటకోత ప్రయోగం యాప్ నందు నమోదుచేసి కేంద్ర గణాంకశాఖకు పంపించడం జరుగుతుందని తెలిపారు అనంతరం వర్షపు నీటి గుంట వార్షిక నిర్వహణ రీత్యా తనిఖీ చేశారు.. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ కే లక్ష్మీ,మండల ప్రణాళిక మరియు గణాంక అధికారి విప్పర్ల సుమన్ మరియు రైతులు పాల్గొన్నారు.

## మిర్చి రైతులను కేంద్రం ఆదుకోవాలి

### ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి



ఖమ్మం, మార్చ్ 25 ( వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్రంలో ఖమ్మం, వరంగల్, మహబూబాబాద్ జిల్లాల్లో మిరప పంట అత్యధికంగా సాగవుతోందని.. అయితే రైతులు అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యలను పరిష్కరించాలని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి లోక్ సభలో కోరారు. ఈ మేరకు 377 నిబంధన కింద మిర్చి రైతుల పక్షాన పలు అంశాలను ప్రస్తావించారు.

**ఆ వివరాలు ఇలా..:** దేశంలో మిర్చి ఉత్పత్తిలో రాష్ట్రం అగ్రభాగంలో ఉంది. గతేడాది 12.43 లక్షల హెక్టార్లలో మిర్చి సాగు చేయగా 48.29 లక్షల టన్నుల దిగుబడి వచ్చింది. ఖమ్మం, వరంగల్ మరియు మహబూబాబాద్ జిల్లాల్లో అత్యధికంగా సాగవుతోంది.

తెల్లదోమ, విల్ట్ మరియు ఆకు ముడత వంటి తెగుళ్లతో రైతులు ఇబ్బంది పడుతున్నారు. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కోసం అధిక ఖర్చులతో ఆర్థికంగా దెబ్బతింటున్నారు. మార్కెట్ హెచ్చుతగ్గులు, మధ్యవర్తుల దోపిడీతో నష్ట పోతున్నారు.

వర్షాభావం, సరైన నీటిపారుదల సదుపాయం లేక, కల్తీ విత్తనాలు, కార్మికుల కొరత, అధిక వ్యయంతో రైతులపై ప్రభావం పడి.. అప్పుల పాలవుతున్నారు. కేంద్ర ప్రభుత్వం స్పందించి..చీడపీడల నియంత్రణ చర్యలు చేపట్టి, సబ్సిడీలు అందించడం, మద్దతు ధర కల్పించడం, నిల్వ మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడం, తక్కువ వడ్డీకి రుణాలు అందించడం.. వంటి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాం.

# గిరిజనహక్కుల సాధనకై చలో మానుకోటను జయప్రదం చేయండి

### 2వసారి ఏకగ్రీవంగా ఎల్.హెచ్.పి.ఎస్ మహిళా జిల్లా అధ్యక్షురాలిగా ధరావత్ దేవి



తొర్రూరు, మార్చి 25 వాయిస్ టుడే : గిరిజనుల హక్కుల సాధనకై మార్చి 29న చలో మానుకోట కార్యక్రమాన్ని గిరిజనలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని లంబాడ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు బోడ రమేష్ నాయక్ పిలుపునిచ్చారు. మంగళవారం తొర్రూరు పట్టణ కేంద్రంలో చలో మానుకోట కార్యక్రమం కరపత్రాలను గిరిజనులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రమేష్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన లంబాడీ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్యేలలో ఒకరికి క్యాబినెట్ మంత్రి పదవి ఇవ్వాలని... లంబాడీల మాతృభాష అయిన గోర్ బోలిని గుర్తించి రాజ్యాంగంలో ఎనిమిదవ షెడ్యూల్లో చేర్చాలని.. ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వక్రీకరణ పై సుప్రీంకోర్టు తీర్పు సామాజిక న్యాయం క్రిమిలేయర్ తో రిజర్వేషన్లను జీరో చేసే కుట్ర పై పోరాటం ఎస్సీ ఎస్టీ రిజర్వేషన్ వర్గీకరణలో క్రిమిలేయర్ ను తొలగించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా కులగనన చేపట్టి జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రాష్ట్రంలో 12% కేంద్రంలో 14% వరకు రిజర్వేషన్ కల్పించి రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలని అన్నారు. రాష్ట్రంలో అవుట్సోర్సింగ్ ఉద్యోగాల భర్తీ విషయంలో ఏజెన్సీ వ్యవస్థను రద్దుచేసి రాష్ట్ర ప్రభుత్వమే భర్తీ చేయాలని రాష్ట్రవ్యాప్తంగా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని అతిపెద్ద గిరిజన జిల్లా అయిన మహబూబాబాద్ లో గిరిజన మ్యూజియంలో ఏర్పాటు చేయాలని గిరిజనుల వేషధారణ కోసం హస్తకళ నైపుణ్యం కోసం ప్రత్యేక బోర్డు ఏర్పాటు చేసి ఔత్సాహికులను ప్రోత్సహించాలని డిమాండ్ చేశారు. గిరిజనుల భూములు కబ్జాకు గురి కాకుండా ప్రత్యేక రక్షణ చట్టం తీసుకురావాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా రెండవసారి లంబాడా హక్కుల పోరాట సమితి ఎల్ హెచ్ పి ఎస్ మహిళ విభాగం జిల్లా అధ్యక్షురాలుగా ధరావత్ దేవిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ధరావత్ దేవి మాట్లాడుతూ నా నియామకానికి సహకరించిన జిల్లా కమిటీకి ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. నా మీద నమ్మకంతో రెండవసారి జిల్లా అధ్యక్షురాలిగా నియమించిన మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా గిరిజన మహిళల హక్కుల పరిరక్షణకై సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ నాయకులు గిరి నాయక్ పాలిశెట్టి శ్రీనివాసరావు గిరిజనులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
బుధవారం, 26 మార్చి 2025

# ఆరు చెక్ డ్యాంలకు రూ.32.44కోట్ల నిధుల మంజూరు: మంత్రి పొంగులేటి

## హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

పాలేరు, మార్చి 25 (వాయిస్ టుడే)ః: పాలేరు రైతుల కోసం తెలంగాణ ప్రభుత్వం మరో ముందడుగు వేసింది. రైతుల పంటలకు సాగునీటిని అందించేందుకు, భూగర్భ జలాలను పెంచెందుకు స్థానిక శాసన సభ్యులు, రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సారథ్యంలో నియోజకవర్గం లోని నాలుగు మండలాలకు ఆరు చెక్ డ్యామ్ లను మంజూరు చేస్తూ అనుమతులను మంజూరు చేశారు. నియోజకవర్గంలో ఆరు చెక్ డ్యామ్‌ల నిర్మాణానికి రూ.3244.66 లక్షలను ప్రభుత్వం నిధులను విడుదల చేయగా, టెండర్లకు ఆహ్వానించింది. ఎండాకాలంలోనే చెక్ డ్యామ్ లను నిర్మాణం చేస్తే వచ్చే వర్షాకాలానికి చెక్ డ్యామ్ లలో నీళ్ళు నిల్వ ఉంటాయని ప్రభుత్వం ప్రణాళిక చేసింది.దానిలో భాగంగా రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి చొరవతో ప్రభుత్వం నిధులను మంజూరు చేసింది.పాలేరు నియోజకవర్గంలో సాగునీటి అవసరాల నిమిత్తం చెక్ డ్యామ్‌ల నిర్మాణం త్వరగా పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించుట కోసం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చొరవతో టెండర్లు పిలవడానికి అవసరమైన అనుమతులతో జీవోను విడుదల చేశారు.

ఖమ్మం రూరల్ మండలానికి రెండు, కూసుమంచి మండలంలో ఒక్కటి, నేలకొండపల్లిలో మూడు చెక్ డ్యామ్ లను ప్రభుత్వం మంజూరు చేయగా,ఖమ్మం రూరల్ మండలంలో జాన్ బాద్ తండా రూ. 638.00లక్షలు, ఊటావాగుతండాలో రూ. 675.00 లక్షలు, కూసుమంచి


GOVERNMENT OF TELANGANA
RAHUL BOJJA
PRINCIPAL SECRETARY TO GOVERNMENT



మండలంలోని జక్కేపల్లి గ్రామంలో పాలేరు వేటి పై రూ. 579.00లక్షలు, నేలకొండపల్లి మండలంలోని చెన్నారంలో పాలేరు వేటి పై 665.00 పైనంపల్లిలో పాలేరు వేటి పై రూ. 433.00లక్షలు, సదశివాపాలెం గ్రామంలో వాగుపై చెక్ డ్యామ్ నిర్మాణానికి రూ. 254.60 లక్షలు మొత్తం రూ.3,244.60లక్షలను ప్రభుత్వం మంజూరు చేసింది.పాలేరు నియోజకవర్గం లోని మూడు మండలాలకు ఆరు చెక్ డ్యామ్ లను నిర్మాణం చేసేందుకు ప్రభుత్వం నిధులను మంజూరు చేయడంతో రైతులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల పక్షాన నిలబడి భారీగా నిధులు మంజూరు చేసిన తెలంగాణ ప్రభుత్వానికి, సీఎం రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

## గోల్డ్ మెడల్ సాధించి సూర్యాపేటకి కీర్తి ప్రతిష్టలు తెచ్చిన బంటు కృష్ణ



సూర్యాపేట, మార్చి 25(వాయిస్ టుడే ప్రతినిధి): విద్యారంగంలోని ఏ సబ్జెక్టులోనైనా డాక్టరేట్ పట్టాలు పొందడం సర్వసాధారణం అని, అయితే పీహెచ్డీ చేసి డాక్టరేట్ పట్టా పొందడంతో పాటు అరుదైన బంగారు పథకాన్ని కూడా బంటు కృష్ణ సాధించి సూర్యాపేటకు కీర్తి ప్రతిష్టలు తేవడమే కాకుండా సూర్యాపేట పేరుని అంతర్జాతీయ స్థాయిలో రెపరెపలాడేలా చేయడం గర్వకారణం అని తెలుగుదేశం పార్టీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి ఆకారపు రమేష్ అన్నారు. గోల్డ్ మెడల్స్ సాధించి ఆలిండియా బార్ కౌన్సిల్ ఎగ్జామ్ పాసైన సందర్భంగా మంగళవారం డాక్టర్ కృష్ణ బంటు స్వగృహానికి వెళ్లి ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ సీనియర్ జర్నలిస్టుగా ఉన్న డాక్టర్ కృష్ణ జర్నలిజంలో గోల్డ్ మెడల్ సాధించడమే కాకుండా ఇటీవల జరిగిన ఆల్ ఇండియా బార్ కౌన్సిల్ పరీక్ష కూడా పాస్ కావడం హర్షనీయమన్నారు. కేవలం విద్యావేత్తగానే కాకుండా సామాజికవేత్తగా అనేక సామాజిక సేవా కార్యక్రమాల్లో భాగస్వామి కావడం, అంబేద్కర్ ఐడియాలజీ, ప్రోగ్రెసివ్ థాట్ తో కుల,మత, వర్గ, వర్ణ రహితసమాజం కోసం కృషి చేస్తున్న బంటు కృష్ణ ఆశయం నెరవేరాలని రమేష్ ఆకాంక్షించారు. విద్య ద్వారానే ప్రతివారు సమాజం పట్ల అవగాహన పెంచుకొని ఉన్నతంగా జీవించవచ్చుని, తాము అనుకున్న లక్ష్యాన్ని సులభంగా చేరుకోవచ్చని వివరించారు. ప్రపంచ మేధావి, జ్ఞాన శిఖరం అంబేద్కర్ జీవితాన్ని ఆశయంగా చేసుకొని ప్రతివారు విజ్ఞానవంతులు కావాలని, అంతరాల దొంతరలు లేని సమానత్వ సమాజం కోసం కృషి చేయాలని రమేష్ కోరారు.




## విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి...

**టిఎన్ఎస్ఎఫ్ మోడల్ ఎంసెట్,**
**నీట్ ఎంట్రెన్స్ విజేతలకు బహుమతుల ప్రదానం..**

**టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు..**

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 25: తెలుగునాడు విద్యార్థి సమాఖ్య టీఎన్ఎస్ఎఫ్ మరియు విఆర్ కె అకాడమీ ఆధ్వర్యంలో మోడల్ ఎంసెట్, నీట్ ప్రవేశ పరీక్షలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు అభినందన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టి ఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని వాటిని సాధించుకోవడానికి సరైన ప్రణాళికతో ముందుకు వెళ్లాలని అన్నారు.నిరాశ దరిచేరకూడదని కష్టపడితే ఎంతటి విజయమైన దక్కుతుందని అన్నారు.ప్రస్తుతం అన్ని రంగాల్లో పోటీ పెరిగిపోయిందని ఆ పోటీలో నిలబడాలంటే సరియైన శిక్షణ అవసరమని సూచించారు.ఈ కార్యక్రమానికి సహకరించిన డాక్టర్ జైపాల్ రెడ్డి కి టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ తరపున కృతజతలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఆర్కే విద్యాసంస్థల సీఈవో డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ టిఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రతిభా పరీక్షలు నిర్వహించడం అభినందనీయమని విద్యార్థులను ప్రోత్సహించాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమానికి సహకరించామని అన్నారు. విద్యార్థులకు నగదు బహుమతి, ప్రశంస ప్రశంస పత్రాలతో అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విఆర్ కె అకాడమి ప్రోగ్రాం ఇన్చార్జి జలిగామ శ్రీకాంత్,సమన్వయ కర్త నవీన్,ఎస్ఆర్ కె ప్రిన్సిపాల్ దత్తాద్రి, జూనియర్ ప్రిన్సిపాల్ నరేష్ అధ్యాపక బృందం శంకర్, మల్లేష్, ధర్మపురి, శేఖర్, రంగనాయకులు,మహేష్,మహేందర్,మధు,నవీన్ లు పాల్గొనడం జరిగింది.



## ఎల్.ఆర్.ఎస్. ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 25: మంగళవారం కామారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో ఎల్.ఆర్.ఎస్. క్రింద చేపడుతున్న కార్యక్రమాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లే అవుట్ల క్రమబద్దీకరణకు ఈ నెల 31 తో ముగిస్తున్నందున దరఖాస్తుదారులు త్వరితగతిన ఫీజు చెల్లించి 25 శాతం రిబెట్ పొందవచ్చని తెలిపారు. దరఖాస్తు దారులు సకాలంలో లే అవుట్ల క్రమబద్దీకరణ చేయించుకోవాలని తెలిపారు. దరఖాస్తు దారులు రుసుము చెల్లించిన 48 గంటల్లోగానే ప్రొసీడింగ్స్ జారీచేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సి.హెచ్. రాజేందర్ రెడ్డి, డిప్యూటీ ఈఈ వెనుగోపాల్, టౌన్ ప్లానింగ్ అధికారి గిరిధర్, తదితరులు పాల్గొన్నారు.

## మేం సైతం ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 25: బీబీ పేట మండలం యాడారం మరియు శివరామిరెడ్డిపల్లి గ్రామంలో మేము సైతం ఫౌండేషన్ నుండి చలివేంద్రం కేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఇందులో భాగంగా మాజీ సర్పంచులు గ్రామస్తులు వివిధ పార్టీ నాయకులు పాల్గొనడం జరిగింది. ముఖ్యంగా సుద్దాల రాజు. పాల్గొన్నారు.





## గంజాయి కల్తీ కల్లు నిర్మూలన పోస్టర్ ప్రారంభించిన జిల్లా ఎస్పీ డి. జానకి

వాయిస్ టుడే మహబూబ్ నగర్ జిల్లా (ప్రతినిధి మార్చ్ 25 ) (పాలమూరు) జిల్లా వ్యాప్తంగా గంజాయి, కల్తీ కల్లు నిర్మూలనకు సంబంధించి అవగాహన కల్పించేందుకు తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో తరఫున ప్రచార కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ డి. జానకి, ప్రత్యేకంగా తెలంగాణ యాంటీ నార్కోటిక్ బ్యూరో వారు రూపొందించిన గంజాయి కల్తీ కల్లు నిర్మూలన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, “యువత మరియు ప్రజలు మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి. గంజాయి, కల్తీ కల్లు వంటి నిషేధిత పదార్థాల వినియోగం వ్యక్తిగతంగా, కుటుంబ పరంగా, సమాజ పరంగా తీవ్ర ప్రభావం చూపిస్తుంది. ఎవరైనా గంజాయి విక్రయం లేదా కల్తీ కల్లు తయారీ, సరఫరా, వినియోగానికి పాల్పడినట్లు సమాచారం అందించిన వారి వివరాలు తెలిపిన నిర్మూలించేందుకు అందరూ కలిసి పనిచేయాలి” అని ఎస్పీ సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ నార్కోటిక్ బ్యూరో డి.ఎస్.పి బుచ్చయ్య, డి సి ఆర్ బి, డి.ఎస్.పి రమణా రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



## డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు

కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 25: కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ మర్కల్ గ్రామం నంది ఉన్న సాంఘిక సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల మర్కల్ నందు డిగ్రీ తృతీయ సంవత్సర విద్యార్థులకు కోర్సు పూర్తి చేసుకుని కళాశాలను వీడుతున్న సందర్భంగా ఘనంగా వీడ్కోలు పలికారు. విద్యార్థులు కాలేజీతో తమ అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డా. సి. శోభారాణి మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు కళాశాలకు ఆస్తి లాంటి వారని, కళాశాల పేరును నిలబెట్టేవారని తెలిపారు విద్యార్థులు ప్రతికూలతలను అనుకూలతలుగా మలచుకొని లక్ష్యం దిశగా ప్రయాణించాలని ఆకాంక్షించారు. ఆద్యంతం భావోద్వేగంతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటుగా కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ సీ హెచ్.మీన, డా. డి.శ్రావణి,అధ్యాపకులు పాల్గొన్నారు.విద్యార్థులు నృత్యాలతో సందడి చేసారు.

## విద్యార్థులకు గోల్మెడలతోపాటు ప్రశంస పత్రాలు



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 25: సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాల కొత్తగూడెం నుండి ఒకటి నుంచి తొమ్మిదవ తరగతి చదివే విద్యార్థులు గత నవంబర్ 30వ తారీకున నిర్వహించిన నేషనల్ సైన్స్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్ నందు 86 మంది విద్యార్థులు పాల్గొనగా వారిలో 15 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్ తో పాటు ప్రశంసా పత్రాలను అందుకున్నారు ఆ మెడల్స్ ను సర్టిఫికెట్లను సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా శ్రీనివాస్ జాయింట్ సెక్రెటరీ కే సునీల్ కుమార్ ఎడ్యుకేషన్ సొసైటీ ఆఫీస్ నందు పిల్లలను అభినందించి మెడల్స్ ని సర్టిఫికెట్లను అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో సింగరేణి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఏ సాయి సుజాత. సీనియర్ ఉపాధ్యాయులు డి ఫూల్ సింగ్. ప్రైమరి ఇంచార్జి పి ధనలక్ష్మి. సీనియర్ ఉపాధ్యాయుని ఎన్ శివరాణి సైన్సు ఉపాధ్యాయులు పాల్గొన్నారు వచ్చే విద్యా సంవత్సరంలో ఇంకా ఎక్కువ సంఖ్యలోవిద్యార్థులు పాల్గొని మరిన్ని మెడల్స్ ప్రశంసా పత్రాలు సాధించాలని ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీ గుండా. శ్రీనివాస్ ఆకాంక్షించారు

## డ్రంక్ అండ్ డ్రైవ్ వెహికల్ లైసెన్స్ తనిఖీలు ట్రాఫిక్ ఎస్ఐ ఆధ్వర్యంలో తనిఖీలు



కామారెడ్డి వాయిస్ టుడే మార్చ్ 25 : కామారెడ్డి పట్టణంలో నీ నిజాంసాగర్ చౌరస్తా చౌరస్తా కొడాలి వద్దా విశిష్ట స్థాయి తనిఖీలు ట్రాఫిక్ పోలీసులు డ్రింక్ చేసిన వారికి పోలీసులు పలుచనిస్తూ వారి రక్షణ కోసం చెపుతున్నారు అలాగే వెహికల్ లైసెన్స్ కూడా తనిఖీలు చేయడం జరిగింది.

## నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం పథకం యువకులు సద్వినియోగం చేసుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్



భీమదేవరపల్లి, మార్చ్ 25,( వాయిస్ టుడే): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మాడుగుల సంపత్ కుమార్ రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగులకు కోసం రాజీవ్ యువ వికాసం అనే పథకాన్ని ప్రవేశపెట్టిందని ఈ పథకంలో 6000 కోట్లతో తెలంగాణ రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఈ పథకం ద్వారా ఉపాధి కల్పిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ కి కృతజ్ఞతలు తెలిపారు. 10 సంవత్సరాలుగా అన్యాయానికి గురి అయిన నిరుద్యోగ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు ఉద్యోగులు కల్పిస్తూ,మరోవైపు ఉపాధి అవకాశాన్ని కల్పిస్తూ రుణాలు అందించడం హర్షించదగ్గ విషయమని అర్హులైన నిరుద్యోగ యువకులకు ఏప్రిల్ 5 వరకు ఈ అవకాశం ఉందని ఎస్సీ ,ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువతకు తీసుకునే రుణాన్ని బట్టి సబ్సిడీపై నాలుగు లక్షలు అందించడం జరుగుతుందన్నారు. దరఖాస్తు చేసుకునే యువత ఆధార్ కార్డు , కుల మరియు ఆదాయ ధ్రువపత్రాలు, పాన్ కార్డు, ఒక ఫోటో,ఫోన్ నెంబర్ తో కూడిన మీసేవ లో మరియు ఆన్లైన్ సెంటర్లో దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.



## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి ఏకాదశి పర్వదినం లక్ష పుష్పార్చన

వాయిస్ టుడే/ యాదగిరిగుట్ట శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఈరోజు ఏకాదశి పర్వదినం పురస్కరించు కొని శ్రీ స్వామివారి లక్ష పుష్పార్చన ఆలయ ముఖ మండపం నందు వైభవంగా లక్ష పుష్పార్చన పండితులు లక్ష పుష్పార్చన ఏకాదశి పర్వదినం కావున ఘనంగా పూలతో స్వామివారిని అమ్మవారిని లక్ష పుష్పార్చన ఘనంగా జరిపారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి

## రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి రాజా నరేందర్ గౌడ్



ధర్పల్లి: ఏఐసిసి ఆదేశాల మేరకు మంగళవారం ధర్పల్లిలో మండల కేంద్రంలో జై బాపూ, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ సన్నాహక కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రూరల్ నియోజకవర్గ ఇన్చార్జి రాజా నరేందర్ గౌడ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూరల్ ఇన్చార్జి మాట్లాడుతూ....ప్రస్తుతం దేశంలో మహాత్మా గాంధీ గురించి ఎవరు మాట్లాడడం లేదు, ప్రస్తుత తరానికి గాంధీ సిద్ధాంతాలు గొప్పతనం తెలియదు.

ఈ దేశం గురించి త్యాగం చేసిన మహానుభావుల గురించి ప్రస్తుత తరానికి తెలియజేయాల్సిన బాధ్యత మనందరి మీద ఉంది. గాంధీ లేకుంటే నెహ్రూ ప్రధాని అయ్యేవారు కాదు లేకుంటే పటేల్ ప్రధాని అయ్యేవారు అని కొంతమంది అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు.

1942లో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమానికి గాంధీ పిలుపు ఇస్తే దానిని బెంగాల్లో వ్యతిరేకించిన వీర్ సావర్కర్ ను హీరోగా అభివర్ణిస్తున్నారు. 1942లో గాంధీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కాదు వర్కింగ్ కమిటీ సభ్యుడు కూడా కాదు అయినా గాంధీ ఇచ్చిన క్విట్ ఇండియా పిలుపుమేరకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు వాటి ప్రభుత్వాలను రద్దు చేసుకొని క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారు. బెంగాల్ ప్రెసిడెన్సిలో మాత్రం వీర్ సావర్కర్ హిందూ మహాసభ ఎమ్మెల్యేలు జిన్నా నేతృత్వంలోని ముస్లిం లీగ్ తో కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి క్విట్ ఇండియా ఉద్యమానికి ద్రోహం చేశారు. ఇటువంటి సంఘటనల మీద దేశవ్యాప్తంగా చర్చ జరగాలి స్వాతంత్ర పోరాటానికి ఏ విధంగా ద్రోహం చేశారో దేశ ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉంది అందుకే జై బాపు అంటున్నామని అన్నారు. ధర్పల్లి మండల అధ్యక్షుడు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్ మాట్లాడుతూ...... బిజెపి అంటరానితనంను తిరిగి తీసుకురావాలని ప్రయత్నం చేస్తోంది బాబా సాహెబ్ అంబేద్కర్ రిజర్వేషన్లను తీసుకురాకుంటే ఎస్సీ, ఎస్టీ బీసీల పరిస్థితి ఏ విధంగా ఉండేది బాబా సాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా మనకు హక్కులు కల్పించకుంటే పెత్తందారులు జమిందార్ల మధ్య నలిగిపోయే వాళ్ళం. అదాని అంబానీ వంటి కార్పొరేట్ శక్తుల చేతుల్లో దేశాన్ని పెట్టాలని బిజెపి ప్రయత్నం చేస్తోంది వారి చేతుల్లో దేశం వెళితే మన బతుకులు భద్రంగా ఉంటాయా ప్రజలే ఆలోచించాలి.

మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే ఎన్నో హామీలు నెరవేర్చడం జరిగింది. మహిళలకు ఉచిత బస్సు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, వరికి బోనస్, రైతులకు రుణమాఫీ, 57 వేల ఉద్యోగాల భర్తీ, ఇందిరమ్మ ఇల్లు ఇలా ఎన్నో కాకపోతే మనది పని ఎక్కువ పబ్లిసిటీ తక్కువ బిఆర్ఎస్ ది పని తక్కువ పబ్లిసిటీ ఎక్కువ మనం కూడా మనం చేసిన మంచి కార్యక్రమాలను విస్తృతంగా ప్రచారం చేయాల్సిన అవసరం ఉంది దాంతోపాటు జై బాపూ,జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని జూలైలో స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చే అవకాశం ఉంది అందులో మీకు సర్పంచులు,ఎంపిటిసిలు,జెడ్పిటిసిలుగా అవకాశం వస్తుంది దానికి కాంగ్రెస్ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్, ధర్పల్లి,హొన్నాజీపేట్ సొసైటీ చైర్మన్లు మల్లిఖార్జున్, జనార్ధన్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాంగిత్య నాయక్, సీనియర్ నాయకులు బాల నర్సయ్య, చెలిమెల నర్సయ్య, పుప్పాల సుభాష్, మిట్టపల్లి గంగారెడ్డి,సురేందర్ గౌడ్,చెలిమెల శ్రీనివాస్, భగవంత్ రెడ్డి, రోండ్ల గంగారెడ్డి,సుభాష్ రెడ్డి ,హమీద్,దినకర్, సాయి,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## కూలీలతో కలిసి ఉపాధి హామీ పనులలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 26: టేకులపల్లి మండలం లో జరుగుతున్న పలు ఉపాధి హామీ కూలి పనులను స్వయంగా వెళ్ళి పరిశీలించిన కలెక్టర్.. కూలీలతో కలిసి పలుగు పార పట్టి కాసేపు మట్టి తవ్వి పోశారు.మంగళవారం ఉదయం జిల్లా కలెక్టర్ టేకులపల్లి మండలం బోడు గ్రామపంచాయతీ నందు జరుగుచున్న రైతు సమ్మయ్య ఫారం పాండు పనిని పరిశీలించి కూలీలతో పాటు సరదాగా సుమారు 45 నిమిషాలు పనిచేసినారు. పక్కనే జరుగుతున్న రహదారి నిర్మాణం పనిని పరిశీలించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు ప్రతి కుటుంబం 100 రోజులు పూర్తి చేసుకోవాలని, ప్రతిరోజు ప్రతి కూలి 300 రూపాయలు కొలతల ప్రకారం పని చేసుకోవాలని ఎక్కువ గంటలు పని చేయాలని, ఎండాకాలం దృష్ట్యా ఉదయాన్నే ఉపాధి పనులకు హాజరయ్యి పని చేసుకోవాలని కూలీలకు తెలియజేశారు. రైతులు రాబోయే రోజులలో నీటి ఎద్దడి దృష్ట్యా అందరూ ఫారం పా%శీ%డు నిర్మాణాలను పెద్ద ఎత్తున నిర్మించుకోవాలని, ఎక్కువ ఆదాయం వచ్చే మునగ పంటల సాగును చేపట్టాలని రైతులకు తెలియజేశారు. ముగ్గురు రైతులు యాదగిరి, రవి శ్రీను లు సాగు చేస్తున్న 6 ఎకరాల మునగ తోట సాగును పరిశీలించి రైతులతో మాట్లాడినారు. సంతృప్తి వ్యక్తం చేసినారు. అనంతరం ఎర్రాయి గూడెం గ్రామపంచాయతీ నందు ఉపాధి హామీ పథకంలో నూతనంగా నిర్మించిన రెండు పశువుల షెడ్లను గూగులత్ శాంతి భీమ్లు షెడ్ లను పరిశీలించి వీటిని పశువుల కొరకు సద్వినియోగం చేసుకోవాలని రైతులను ఆదేశించినారు.రైతులకు, అధికారులకు పలు సూచనలు చేసినారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన , ఎంపీడీవో జి. రవీందర్, ఎంపీఓ గాంధీ ఏవో అన్నపూర్ణ, ఏపీవో శ్రీనివాస్ ఈసీ తిరుపతయ్య టిఏ ఈశ్వరి ఎఫ్ఏ లు కార్యదర్శిలు మరియు ఇతర శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సాయి భోజన్



మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ప్రతినిధి మార్చ్ 25 2025 (వాయిస్ టుడే) : బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం మధ్యాహ్నం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతల సహకారంతో గర్భిణులకు, బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసినట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ కాంపల్లి శంకర్ –రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు కాంపల్లి రాజేశ్వరి, జేరిపోతుల చంద్రకళ సేవకులు ఈగురపు భాస్కర్, పోతరాజుల తిరుపతి, ఆర్ ఎం పి డాక్టర్ పేరం రమేష్, ఆరెల్లి కుమార్, దాతలు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో వ్యక్తి మిస్సింగ్



వాయిస్ టుడే న్యూస్, మర్చి 25 మేడిపల్లి : మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం 23 నాడు అందజ 05:00 గంటల సమయంలో శ్రీ సిమ్మ సూర్యనారాయణ నివాసం, కాకరపల్లె గ్రామ, శ్రీకాకుళం జిల్లా, తన యొక్క కొడుకు పేరు పాపినాడు, పాపరావ్ వయస్సు, 35 సంవత్సరాలు వృత్తి, సెంటరింగ్ వర్క్ తను గత సంవత్సరం కింద సోనియా అను ఆమెను వివాహం చేసుకొని బొడుప్పల్ లోని న్యూ భవానీ నగర్లో కిరాయికి నివసిస్తున్నాడు. గత నెల రోజుల కిందట సోనియా శ్రీకాకుళం వెళ్ళి అక్కడే వుంటుంది. తేదీ 20.03.2025 నాడు పాపారావ్ తన తండ్రికి ఫోన్ చేసి, తాను ఒకరి వద్ధ లక్ష రూపాయలు అప్పు చేశానని చెప్పగా వెంటనే సూర్యనారాయణ అతని చిన్న కొడుకు ఇద్దరు కలసి బొడుప్పల్ లోని న్యూ భవాని నగర్ లో పాపారావు రూమ్ కు తేదీ 22.03.2025 ఉదయం 09:00 గంటలకు రాగా అతని కొడుకు పాపారావు 20 రోజుల నుండి రూమ్ కి రావట్లేదని తెలిసింది. మరల 23.03.2025 నాడు తన కొడుకు ఉదయం 04:00 గంటలకు తండ్రి సూర్యనారాయణకు ఫోన్ చేసి డబ్బులు ఫోన్ పే చేయమని చెప్పి ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడాని, తన కొడుకు గురించి ఎక్కడ వెతికినా ఆచూకీ దొరకలేదని మేడిపల్లి పోలీసులకు సూర్యనారాయణ ఫిర్యాదు చేయడం జరిగింది. ఇట్టి విషయాన్ని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని మేడిపల్లి SHO గోవిందా రెడ్డి తెలిపారు.

# మంత్రిపై అనవసరంగా బురద చల్లితే ఊరుకునేది లేదు

## యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ పచ్చిమట్ల అఖిల్ గౌడ్



వాయిస్ టుడే ప్రతినిధి 26 హుస్నాబాద్ ప్రతినిధి : సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో రేణుక ఎల్లమ్మ దేవాలయ ప్రాంగణంలో యూత్ కాంగ్రెస్ నాయకులు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో యువజన కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రటరీ, పచ్చిమట్ల అఖిల్ గౌడ్ మాట్లాడుతూ ఎల్లమ్మ దేవాలయ భూములు దాదాపు 750 సంవత్సరాల క్రితం కాకతీయుల కాలంలో గుడి నిర్మాణం జరిగిందని అప్పటి నుంచి ప్రతి సంవత్సరం బండ్ల జాతర జరిగేవని దేవాలయ భూముల పరిరక్షణకై ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని దీనిని ఓర్వలేని కొందరు గుడిపై అనవసర విమర్శలు చేస్తున్నారని అంతే కాకుండా ఇందులో మంత్రిని బదనం చేసే ఉద్దేశంతో బురదలుతున్నారని గత పది ఏళ్లలో టిఆర్ఎస్ నాయకులుఏనాడు ఎల్లమ్మ దేవస్థానం గురించి పట్టించుకున్న పాపాన పోలేదు సౌకర్యాలు ఉన్నాయా లేవా అని కనీసం పట్టించుకోలేదు కానీ గత సంవత్సరం క్రితం మంత్రిగా గెలిచిన పొన్నం ప్రభాకర్ ఎల్లమ్మ దేవస్థానాన్ని అభివృద్ధి చేసే దిశగా ప్రయత్నాలు చేస్తూ ఉంటే దానిని అడ్డుకునేందుకు ప్రతిపక్షాలు ఆయనను బదనం చేసే విధంగా ప్రయత్నాలు చేస్తున్నాయి మంత్రి భూకబ్జా చేస్తున్నాడని సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారు కొందరు గిట్టని వాళ్లు ఇందులో అసలు మంత్రికి ఏం సంబంధం మంత్రిఇల్లు కట్టుకున్నాడా లేదా వ్యవసాయం చేస్తున్నాడా ప్రజల కోసం నిర్మించిన గుడిని అభివృద్ధి చేయాలనే కంకణం కట్టుకొని పనిచేస్తున్నారు కానీ కొందరు వ్యక్తులు కావాలని పన్నాగాలు పని మంత్రి యొక్క పేరును అప్రతిష్టపాలు చేయాలని చూస్తున్నారు ఇది ఇలాగే కొనసాగితే యూత్ కాంగ్రెస్ తరపున వారికి తగిన గుణపాఠం చెప్తామని అంతే కాకుండా ఎల్లమ్మ గుడి గిరివింజంత జగ కూడా న్యాయంగా మాకు వచ్చే విధంగా పోరాటం చేస్తామని ఈ సందర్భంగా తెలియజేశారు అంతేకాకుండా మంత్రి పొన్నం ప్రభాకర్ పై అనవసరపు విమర్శలు చేసి సోషల్ మీడియాలో బదనం చేస్తే చూస్తూ ఊరుకోమని యూత్ కాంగ్రెస్ పక్షాన హెచ్చరిస్తున్నామని ఈ సందర్భంగా తెలియజేశారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అసెంబ్లీ జనరల్ సెక్రెటరీ పచ్చిమట్ల అఖిల్ గౌడ్ యూత్ కాంగ్రెస్ పట్టణ ఉపాధ్యక్షుడు కొండపర్తి నగేష్ మేదర బోయిన శ్రీకాంత్ మండల మైనార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టులకు ఉచితంగా ఇంటి స్థలం ఇచ్చి ఇల్లు నిర్మించి ఇవ్వాలి

**జర్నలిస్టులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలి**

**అవసరమైతే జర్నలిస్టులతో కలిసి స్థలాన్ని ఆక్రమిస్తాం**

**సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు**

**జర్నలిస్టుల వంటా వార్పు కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన సిపిఎం**

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే మార్చి 25: జర్నలిస్టులకు ఎటువంటి షరతులు లేకుండా పూర్తిగా ఉచితంగానే ఇండ్ల స్థలం ఇచ్చి,ఇల్లు నిర్మించి ఇవ్వాలని,అవసరమైతే జర్నలిస్టులతో కలిసి స్థలాన్ని ఆక్రమిస్తామని సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వర్లు అన్నారు. ఇళ్ల స్థలాలు కేటాయించాలని నిరసన కార్యక్రమాలలో భాగంగా వంటా వార్పు కార్యక్రమం నిర్వహిస్తున్న జర్నలిస్టుల టెంటు వద్దకు సిపిఎం నేతలు వెళ్లి సంఘీభావం తెలిపారు. అనంతరం మచ్చ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు కార్పొరేట్ సంస్థలకు ఉచితంగా వేలాది ఎకరాలు ఇస్తున్నాయి. కానీ, ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేసే జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు ఇవ్వకపోగా ఇచ్చిన స్థలాన్ని కూడా కేటాయించడం లో మీనమేషాలు లెక్కిస్తుందని అన్నారు. వారికి కేటాయించిన స్థలంలో జర్నలిస్టులు ఇలా రోడ్డెక్కి నిరసన వ్యక్తం చేయడం దురదృష్టకరం అని అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభమైన మీడియా ఈ రోజు న్యాయమైన డిమాండు కోరుతుంటే పట్టించుకోకపోవడం పై ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించాలని, లేని పక్షంలో జర్నలిస్టులతో కలిసి స్థలాన్ని అక్రమిస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం పరిశ్రమలకు,మంత్రులు,బాబాలకు రూపాయి,రెండు రూపాయలకే ప్రభుత్వ స్థలాలు ఇస్తూ,సమాజం కోసం పని చేస్తున్న జర్నలిస్టులకు మాత్రం కోట్ల రూపాయలు వెచ్చించి స్థలాలు కొనుక్కోవాలని చెప్పడం అన్యాయమని అన్నారు. భవిష్యత్తులో జర్నలిస్ట లు చేపట్టబోయే ప్రతీ కార్యక్రమానికి తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపిన వారిలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కే బ్రహ్మాచారి లిక్కి బాలరాజు , అన్నవరపు సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు కున్సోత్ ధర్మ, భూక్యా రమేష్,కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## యాదాద్రి లోటస్ టెంపుల్ మిర్యాల లక్ష్మీ బృందము భజన

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట: కన్యకా పరమేశ్వరి సన్నిధిలో మంగళవారం పురస్కరించుకొని శ్రీ అమ్మవారి లలితా చాలీసా పారాయణం పార్వతీ పరమేశ్వరుల అష్టోత్తర నామావళి పారాయణం హనుమాన్ చాలీసా పారాయణం భక్తిశ్రద్ధలతో స్వామివారి అమ్మవారి నామ సంకీర్తన భజన కార్యక్రమములో పాల్గొన్న శ్రీ యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి మహిళా భజన మండలి మిరియాల లక్ష్మి బృందం ఓం శ్రీ మాత్రే నమః ఓం శ్రీ మాత్రే నమః

## హుస్నాబాద్ కు ఇంజనీరింగ్ కళాశాల మంజూరు చేయించినందుకు ధన్యవాదాలు

**ఎన్ ఎస్ యు ఐ టౌన్ అధ్యక్షుడు కూన విశ్వతేజ**




వాయిస్ టుడే ప్రతినిధి మార్చి 26 హుస్నాబాద్ ప్రతినిధి: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ పట్టణంలో నేడు స్థానిక హుస్నాబాద్ పట్టణంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో NSUI ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో మన హుస్నాబాద్ కు శాతవాహన యూనివర్సిటీ అనుబంధ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేసినందుకుగాను అభివృద్ధి ప్రదాత గౌరవ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేసి విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది.. ఈ కార్యక్రమంలో హుస్నాబాద్ NSUI పట్టణ అధ్యక్షుడు కూన విశ్వతేజ మాట్లాడుతూ హుస్నాబాద్ ప్రాంతంలో గత 50 సంవత్సరాల నుండి అభివృద్ధి నోచుకోలేదు. కానీ మన మంత్రివర్యులు గడిచిన 15 నెలల ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు తోపాటు ఈ ప్రాంతానికి ఇంజనీరింగ్ కళాశాల తీసుకువస్తూ జీవన్ కూడా ఇప్పించినందుకు గౌరవ మంత్రికి NSUI తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాం. ఈ కార్యక్రమంలో వివేకానంద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమూర్తి శ్రీనివాస్ ,యువజన కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చిన్నవేణి విద్యాసాగర్, NSUI నాయకులు రాహుల్,హుస్నాబాద్ పట్టణ 19వ వార్డు యువజన కాంగ్రెస్ నాయకుడు దొబ్బల అనిల్ తదితరులు పాల్గొన్నారు..